# సూర్య
నేటి దినపత్రిక

18 వ వసంతంలోకి ...

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 12 జూలై 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 261

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం బహుళ విదియ రా.1.47 వరకు, ఉత్తరాషాఢ ఉ.7.28 వరకు వర్జ్యం ఉ.11.31 నుంచి 1.08
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.32 నుంచి 7.17 వరకు

## నేడు భారీ
# రోజ్‌గార్ మేళా

- ప్రభుత్వ విభాగాలు - వివిధ సంస్థలలో కొత్తగా నియమితులైన యువతకు ప్రధాని అభినందనలు
- 51,000కి పైగా నియామక లేఖలను పంపిణీ చేయనున్నా ప్రధానమంత్రి మోడీ
- వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా పంపిణీకి ఏర్పాట్లు



6 లో

## జనాభానే మన
# ఆర్థిక వనరు



2 లో

- జనాభా నిర్వాహణకు ఉత్తమ పాలసీలు అమలు
- ప్రభుత్వ ఆఫీసుల్లో చైల్డ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం
- జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ప్రపంచం ఆధారపడే పరిస్థితి
- ఖర్చులు పెరగడం, ఆదాయం లేకపోవడం పెరుగుదలకు సమస్య
- నాడు కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా.. నేడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నా
- దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ స్ఫూర్తిని కొనసాగించాలి
- భవిష్యత్తులో మానవ వనరులు కొరత రాకుండా ఉండాలంటే.. రాష్ట్రంలో ఫెర్టిలిటి రేట్ పెరగాలి
- ప్రపంచ జనాభా దినోత్సవం అమరావతి సమ్మిట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

దేశానికి బలమైన ఆర్థికవనరు జనాభేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామని అన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సచివాలయం వద్ద ప్రపంచ జనాభా దినోత్సవంపై మొదటి అమరావతి సమ్మిట్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనాభా నిర్వహణా విధానం ప్రతి కుటుంబం ముఖ్యం-మీ అభిప్రాయం మార్గదర్శనం అనే కాన్సెప్ట్‌తో రూపొందించిన సర్వేను సీఎం ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- ఐటీ షేర్ల ఎఫెక్ట్
- మెప్పించలేకపోయిన టీసీఎస్ క్యూ1 ఫలితాలు
- 689 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 205 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

## అమెరికా స్వయంకృతాపరాధం



6 లో

- ప్రస్తుతం డాలర్‌కు ప్రత్యామ్నాయ పరిస్థితి
- గ్లోబల్ ట్రేడ్ రీసెర్చి ఇనీషియేటీవ్ సంస్థ

ప్రత్యర్థి దేశాలను బెదిరించేందుకు అమెరికా చేపట్టే ఆర్థిక చర్యలే.. వాటిని డాలర్ ప్రత్యామ్నాయం వైపు నెడుతున్నట్లు గ్లోబల్ ట్రేడ్ రీసెర్చి ఇనీషియేటీవ్ సంస్థ అభిప్రాయపడింది.

## 22 మంది మావోయిస్టులు లొంగుబాటు

వివరాలు 6లో

## మయన్మార్‌లో మఠంపై దాడి 23 మంది మృతి

- గత కొంతకాలంగా కొనసాగుతున్న అంతర్యుద్ధం
- సైన్యం,ప్రజాస్వామ్య అనుకూల శక్తుల మధ్య తీవ్ర పోరాటం
- స్థానిక మఠంలో ఆశ్రయం పొందుతున్న నిరాశ్రయులైన ప్రజలు

## భారత్‌కు నష్టం అంటే ఆధారం చూపండి



6 లో

### అజిత్ డోభాల్ సవాల్

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు.

## మాతృ భాష అమ్మ
# రాజ భాష హిందీ పెద్దమ్మ

- వ్యాపారానికీ, పాపులారిటీకీ హిందీ కావాలి, నేర్చుకోవడానికి మాత్రం వద్దా?
- రాజకీయాల కోసం మాత్రం హిందీని వ్యతిరేకిస్తాం
- హిందీ మన ఉనికికి బలం
- హిందీని వ్యతిరేకించడం భవిష్యత్ తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే
- హైదరాబాద్‌లో జరిగిన రాజ భాషా విభాగం స్వర్ణోత్సవ వేడుకల్లో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

మనం మాట్లాడే ప్రతి భాష జీవ భాషే.. రాజ భాష మాత్రం హిందీనే. మనం ఇంట్లో మాట్లాడుకునేందుకు మాతృభాష ఉంటే, ఇంటి సరిహద్దు దాటితే మాట్లాడుకోవడానికి హిందీ అవసరం అవుతుంది. మనమంతా విడిపోవడానికి దారులు వెతుకొంటుంటే దేశం మొత్తాన్ని ఏకం చేయడానికి హిందీ దారులు వెతుకుతుంది. అలాంటి భాషను స్వాగతిస్తున్నాను.



2 లో

## సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులపై
# చర్యలుంటాయి

- పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి
- సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులపై హోమ్‌మంత్రి అనిత వార్నింగ్

సోషల్ మీడియాలో అభ్యంతరకర, తప్పుడు పోస్టులు పెడితే, చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



3 లో

## సీఎం సిద్దూను అవమానించిన కాంగ్రెస్

రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు

6 లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## బీసీ రిజర్వేషన్లపై
# బీసీ సంఘాల హర్షం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంఘాల కృతజ్ఞతలు
- ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో సీఎం కలిసిన బీసీ నేతలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బీసీ సంఘం నాయకులు. ఈ మేరకు శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బీసీ సంఘాల నాయకులు



వివరాలు లోపలి పేజీల్లో

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేసిన బీసీ సంఘం నాయకులు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య.

## కాకినాడ వైద్య కళాశాలలో కీచకులపై
# క్రిమినల్ కేసులు

- కాకినాడలోని రంగరాయ వైద్యకళాశాల ఘటనలో అధికారుల చర్యలు
- లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణలపై నలుగురి సస్పెన్షన్
- బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టామన్న జిల్లా ఎస్పీ, కలెక్టర్

కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల అంశం తీవ్ర దుమారం రేపింది. 50 మందికిపైగా బాధితుల ఫిర్యాదుతో విచారణ చేపట్టిన కళాశాల అంతర్గత కమిటీ వికృా ఎత చేష్టలకు పాల్పడిన నలుగురు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేసింది




7 లో

## భారతీయ విద్యార్థులకు
# ట్రంప్ షాక్



6 లో

- నాన్ ఇమ్మిగ్రేషన్ వీసాల ఫీజును పెంచిన ట్రంప్ ప్రభుత్వం
- రూ. 16 వేల నుండి రూ. 40 వేలకు పెరిగిన టూరిస్ట్ వీసా ఫీజు
- యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లు చెల్లించాలి



## చట్టాల సరళీకరణకు డి రెగ్యులేషన్ మరియు కంప్లయెన్స్ రిడక్షన్‌పై సమావేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన చట్టాల సరళీకరణలో భాగంగా సులభతర వాణిజ్యం కింద డి రెగ్యులేషన్ మరియు కంప్లయెన్స్ రిడక్షన్ అంశాలపై కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి(కోఆర్డినేషన్)కేబినెట్ సెక్రటేరియట్ మరియు టాస్కుఫోర్సు కమిటీ సభ్యులు మనోజ్ గోవిల్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ల నేతృత్వంలో శుక్రవారం రాష్ట్ర సచివాల యం లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో కేంద్ర కార్యదర్శి మనోజ్ గోవిల్ మాట్లాడుతూ దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డి రెగ్యులేషన్ మరియు కంప్లయెన్స్ రిడక్షన్ కు అనుగుణంగా చట్టాల్లో మార్పులు చేయడం ముందుందని పేర్కొన్నారు. కాలానుగుణంగా వచ్చే మార్పులకు అనువుగా సులభతర వాణిజ్యంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ చట్టాలకు అనుగుణంగా పాత చట్టాల్లో మార్పులు చేర్పులు,సరళీకరణ చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన రీతిలో ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వం డీ రెగ్యులేషన్ మరియు కంప్లయెన్స్ రిడక్షన్ పై కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక టాస్కుఫోర్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వివిధ చట్టాల అమలును మరింత సులభతరం చేయడం ద్వారా ప్రజలకు వాణిజ్య వేత్తలకు ఉపయోగపడే విధంగా కృషి చేయడం జరుగుతుందని కేంద్ర కార్యదర్శి మనోజ్ గోవిల్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ బిల్డింగ్ కోడ్ ను అమలులోకి తెచ్చిందని దానిని రాష్ట్రాలు పూర్తి స్థాయిలో అనుసరించి వివిధ బహుళ అంతస్తుల భవనాల్లో అగ్నిప్రమాద సంబంధిత భద్రతకు తగిన చర్యలు తీసు కోవాలని మనోజ్ గోవిల్ సూచించారు. ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లా డుతూ వివిధ చట్టాల డీ రెగ్యులేషన్ మరియు కంప్లెయెన్స్ రిడక్షన్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు తీసుకుంటోం దని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వ జన్ విశ్వాస్ చట్టానికి అనుగుణంగా రాష్ట్ర స్థాయి చట్టాల్లో మార్పులు చేర్పులు చేపట్టి ఆయా చట్టాల సరళీకరణకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.

# జనాభానే మన ఆర్థిక వనరు

- జనాభా నిర్వాహణకు ఉత్తమ పాలసీలు అమలు
- ప్రభుత్వ ఆఫీసుల్లో చైల్డ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం
- జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ప్రపంచం ఆధారపడే పరిస్థితి
- ఖర్చులు పెరగడం, ఆదాయం లేకపోవడం పెరుగుదలకు సమస్య
- నాడు కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా.. నేడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నా
- దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ స్ఫూర్తిని కొనసాగించాలి
- భవిష్యత్తులో మానవ వనరులు కొరత రాకుండా ఉండాలంటే.. రాష్ట్రంలో ఫెర్టిలిటి రేట్ పెరగాలి
- ప్రపంచ జనాభా దినోత్సవం అమరావతి సమ్మిట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశానికి బలమైన ఆర్థికవనరు జనాభేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామని అన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలువునిచ్చారు. రాష్ట్ర సచివాలయం వద్ద ప్రపంచ జనాభా దినోత్సవంపై మొదటి అమరావతి సమ్మిట్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనాభా నిర్వహణా విధానం ప్రతి కుటుంబం ముఖ్యం–మీ అభిప్రాయం మార్గదర్శనం అనే కాన్సెప్ట్‌తో రూపొందించిన సర్వేను సీఎం ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.

**ప్రత్యుత్పత్తి రేటు పెరగాలి**

సమైక్యాంధ్రలో జనాభా నియంత్రణను ఉద్యమంలా చేపట్టామని, ఇప్పుడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అగ్రదేశాలతో భారత్ పోటీ పడుతోందంటే దానికి జనాభానే కారణమని అన్నారు. ఒకప్పుడు జనాభా పెద్ద సమస్యగా ఉండేది. 2004కు ముందు సీఎంగా ఉన్నప్పుడు జనాభా నియంత్రణకు ప్రోత్సాహకాలు ఇచ్చాను. ఇద్దరు పిల్లల కంటే ఎక్కుమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చేస్తూ చట్టాన్ని తెచ్చాను. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా చట్టం తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. దేశం అంటే రాష్ట్రాలు, ప్రాంతాలు, పట్టణాలు, సరిహద్దులు, భూభాగాలు మాత్రమే కాదు, దేశం అంటే మనుషులు అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మన బలం మానవ వనరులు**

1989 జూలై 11న ప్రపంచ జనాభా 5 బిలియన్లకు చేరిన సందర్భంగా ఐక్యరాజ్య సమితి జూలై 11వ తేదీని ప్రపంచ జనాభా దినోత్సవంగా ప్రకటించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు. ఈ రోజు ప్రపంచంలో 10 నుంచి 24 ఏళ్ల వయసు ఉన్నవారు 1.8 బిలియన్లు ఉన్నారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారు. కానీ జనాభా ఉన్న దేశాలవైపే అగ్రరాజ్యాలు చూడాల్సి వస్తోంది. జనాభా ఎప్పటికీ భారం కాదు...అదే మనకు తిరుగులేని ఆస్తి. ఎక్కువ జనాభా ఉన్న మన దేశంలో అభివృద్ధి సాధ్యమా అనే పరిస్థితి నుంచి ఆ జనాభానే మనకు అడ్వాంటేజ్‌గా మారింది. 140 కోట్ల జనాభా కలిగి ఉన్న మన దేశం చైనాను కూడా వెనక్కు నెట్టింది అని ముఖ్యమంత్రి అన్నారు.

**యువశక్తి తగ్గి...వృద్ధులు పెరుగుతున్నారు**

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జనాభాతో పాటు జననాల రేటు తగ్గిపోతోందని చంద్రబాబు అన్నారు. యువశక్తి తగ్గిపోయి వృద్ధులు పెరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేశంలోనైతే వయోజన సమస్య వస్తుందో అక్కడ వృద్ధిరేట్ నిలిచిపోతుంది. భవిష్యత్‌లోనూ సమస్యలు వస్తాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి రేట్ పడిపోతోంది. అమెరికాలో 1.62 శాతం, యూకేలో 1.54 శాతం, హంగేరిలో 1.50 శాతం, ఫ్రాన్స్‌లో 1.49 శాతం, రష్యాలో 1.47 శాతం, జర్మనీలో 1.46 శాతం, కెనడాలో 1.33 శాతం, జపాన్‌లో 1.23 శాతం, చైనాలో 1.02 శాతం, సింగపూర్‌లో 0.96 శాతం ఉంది. సంపన్న దేశాల్లో తక్కువ జననాల రేటు కన్పిస్తోంది. 2.1 కంటే తక్కువ ఉంటే జనాభా తగ్గిపోతుంది. మన దేశంలో బీహార్ 3.0, మేఘాలయ 2.9, యూపీ 2.4, జార్ఖండ్ 2.3, మణిపూర్ 2.2, తమిళనాడు 1.8, తెలంగాణ 1.8, కేరళ 1.8, కర్ణాటక 1.7, ఏపీ 1.7 శాతంగా ఉన్నాయి. జనాభా సమతుల్యత సాధించాలంటే 2.1 రేట్ ఉండాలి. అప్పుడే జనన మరణాలు సమతుల్యంగా ఉంటాయి అని సీఎం వివరించారు.

**పిల్లలను కనేవారికి విదేశాల్లో ప్రోత్సాహకాలు**

పిల్లలను కనేవారికి కొన్ని దేశాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఆయా దేశాల్లో పిల్లలను కనే వారికి ఇస్తున్న ప్రోత్సాహకాల గురించి వేదికపై చదివి వినిపించారు. జపాన్‌లో పిల్లలు స్కూలుకు వెళ్లే వరకు చైల్డ్ కేర్ సేవలను అందించడంతో పాటు పిల్లల చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్యను అందిస్తున్నారు. ఎక్కువమంది పిల్లలుంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయంతో పాటు తక్కువ రెంట్‌తో ఇల్లు అద్దెకు ఇస్తున్నారు. దక్షిణ కొరియా దేశంలో నెలవారీగా ప్రత్యక్ష నగదు బహుమతులు అందించడంతోపాటు వివాహం, కాన్పులకు, ఐవిఎఫ్ గర్భధారణకు సాయం చేస్తున్నారు. సింగపూర్ దేశంలో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువు కోసం కొంత నగదు అందిస్తున్నారు. మ్యాచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్మును జోడించి పిల్లల ఖాతాల్లో వేస్తున్నారు. రష్యాలో రెండవ బిడ్డను కంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణీలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగేరీలో నలుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న వారికి జీవితాంతం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నారు. చైనాలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే రూ.12 లక్షలు ఆర్థిక సాయం చేస్తున్నారు అని వివరించిన సీఎం.. మరికొన్ని దేశాలు ఇస్తున్న ప్రోత్సాహకాలను కూడా వివరించారు.

**అగ్రస్థానంలో భారతీయులే**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మన దేశంలో సుస్థిర పాలన, అభివృద్ధి జరుగుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలతో 1995లో టెక్నాలజీ విప్లవం వచ్చిందన్నారు. ఐటీతో ప్రపంచవ్యాప్తంగా మన భారతీయులు అగ్రస్థానంలో నిలిచారన్నారు. అమెరికాలో 43 దేశాలకు చెందిన 125 మంది బిలీనియర్లలో మనవారు 10 మంది ఉన్నారు. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం మన భారతీయులకే వస్తోంది. 2047 వరకూ జనాభా పరమైన ప్రయోజనం ఉన్నప్పటికీ... సరైన సమయంలో పరిష్కార మార్గాలు అవలంభిస్తే విజేతలుగా నిలుస్తాం. ప్రపంచంలో ఉన్నవారిని కలువుకుని చూసుకుంటే గ్రోత్‌రేట్‌లో 4వ స్థానంలో ఉన్నాం. మనం తీసుకునే పబ్లిక్ పాలసీలు ఆర్థిక అసమానతలు తొలగించి, మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వగలిగినప్పుడే నిజమైన సుస్థిరత సాధ్యమవుతుంది. అని అన్నారు.

**ఖర్చులు పెరుగుతున్నాయని పిల్లల్ని కనడం లేదు**

జనాభా తగ్గిపోతే వృద్ధి రేటు పడిపోతుందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా పెరుగుదలపై సమావేశంలో పోల్ నిర్వహిస్తే ఇద్దరు పిల్లలుండాలని 67.41 శాతం మంది, ఒకరే ఉండాలని 12.34 శాతం మంది, ముగ్గురు పిల్లలుండాలని 19.88 శాతం మంది అభిప్రాయపడ్డారని వివరించారు. పిల్లలను కనడానికి యువత ఆస్తకి చూపడం లేదని, చాలా మంది భార్యాభర్తలు పిల్లలను వద్దనుకునే పరిస్థితికి వచ్చారని అన్నారు. ఖర్చులు పెరుగుతాయని పిల్నల్లి కనడానికి ఇష్టపడటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

**ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్నాయి**

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవని, రానురాను అవి కనుమరుగవుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. గత కొన్నేళ్ల వరకు ఇంట్లో ప్రతి ఒక్కరికీ 5 కేజీల చొప్పున బియ్యం ఇచ్చేవాళ్లం. ఐదుగురు ఉంటే 25 కేజీలు ఇచ్చేవాళ్లం. అంతకంటే ఎక్కువమంది ఉంటే బియ్యం ఇచ్చేవాళ్లం కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఒక కుటుంబంలో పది మంది ఉన్నా 50 కేజీల కంటే ఎక్కువ ఇచ్చేదానిపై ఆలోచిస్తున్నాం. దక్షిణ భారత దేశంలో జనాభా తగ్గిపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. భవిష్యత్‌లో పార్లమెంటు సీట్లు పెరుగుతాయి.. కానీ దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాలకు సీట్లు తగ్గిపోతాయని కొందరు ఆందోళన చెందుతున్నారు. అని అన్నారు.

**మహిళల కష్టాన్ని గుర్తించాం**

తాను మహిళా పక్షపాతిని, కొందరు మగవాళ్లు ఇంటి బాధ్యత అంతా ఆడవాళ్లదే అన్నట్టు వ్యవహరిస్తారని, అది సమంజసం కాదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆడ, మగ ఇద్దరూ సమానమేమనని, మగవారితో సమానంగా మహిళలు పనిచేస్తున్నారని అన్నారు. సాఫ్ట్ వేర్ రంగంలో భర్తల కంటే భార్యల ఆదాయమే ఎక్కువ ఉంది. మహిళా శక్తి గుర్తించి న్యాయం చేసిన టీడీపీ. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారు. మహిళా యూనివర్సిటీ పెట్టారు. ఇంటికే పరిమితమైన మహిళల కోసం నేను డ్వాక్రా, మెప్మా సంఘాలు పెట్టి ఆర్థిక చేయూత అందించాను. నా తల్లి కట్టెల పొయ్యిపై వంట చేసేప్పుడు పడిన కష్టం చూసి ఏ ఆడబిడ్డకు అలాంటి కష్టం రాకూడదని దేశంలోనే మొదటిసారిగా దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. మహిళలకు కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. ఆర్టీసీ కండక్టర్లుగా నియమించాం. అని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు.

**సభికులతో ముఖాముఖి**

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన తొలి సదస్సుకు వచ్చిన వారితో ముఖ్యమంత్రి కాసేపు మాట్లాడారు. జనాభా నిర్వహణపై వాళ్ల అభిప్రాయాలు అడిగారు. ఈ క్రమంలో కొందరు తమ అభిప్రాయాలు చెప్పడంతో పాటు.. కొన్ని సందేహాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నేను ఇటీవల కుప్పం వెళ్లినప్పుడు ఒక ఉమ్మడి కుటుంబాన్ని చూశా. మూడు తరాలవారు కలిసి ఉంటున్నారు. పనులే కాదు సంపద కూడా వారు పంచుకుంటున్నారు. ప్రభుత్వాలు కూడా ఎక్కవ మంది ఉంటే తక్కువ డబ్బు ఇస్తున్నాయి. ఇకపై జనాభా నియంత్రణ కాకుండా జనాభా నిర్వహణ విధానంతో ముందుకెళతాం. జనాభా పెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెడతాం. ఎక్కువ మంది పిల్లలను కనేవారికి ప్రోత్సాహకాలు అందిస్తాం. పిల్లలు ఇంటికి సంపద. పిల్లలు పుడితే ఇంటికి కళ వచ్చిందని సంబరాలు చేసుకునేవాళ్లం. ఎన్టీఆర్ తాతమ్మ కల అనే సినిమా తీశారు. ఎందరు పిల్లలుంటే అంత సంతోషమని అందులో చూపించారు. పిల్లలను కనే వరం భగవంతుడు మహిళలకు ఇచ్చాడు.' అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్ర దేవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మైనా మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సుహానీ జలోటా, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ ఎమ్.ప్రకాశమ్మ, ప్రొఫెసర్ సంజయ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## నర్సింగ్, జిఎన్ఎం చదివిన ఎస్సీ యువతకు జర్మనీ భాషలో ఉచిత శిక్షణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నర్సింగ్, జి ఎన్ ఎం చదివిన ఎస్సి నిరుద్యోగ యువతకు జర్మనీ భాషలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నాడు ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎస్సి యువతకు ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. నర్సింగ్, చదివిన ఎస్సి యువతకు రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో జర్మనీ భాషలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నాం. మొదటి విడతలో 150 మందికి శిక్షణ ఇచ్చి అనంతరం వారికి జర్మనీలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. ఎస్సిల్లో చదువుకున్న ఏ ఒక్కరూ ఉద్యోగ,ఉపాధి లేమితో ఉండకూడదన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం.ఎస్సిలను ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా మరింత బలోపేతం చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## మలి విడత భూసేకరణపై చంద్రబాబు రియల్ ఎస్టేట్ వ్యాపారం




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మలి విడత భూముల సేకరణ పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు రియల్ ఎస్టేట్ వ్యాపారం. చేస్తున్నారని ఏపీ సి సి చీఫ్. షర్మిలారెడ్డి శుక్రవారం విమర్శిం చారు. ఆమె మాట్లాడుతూ ముందు 33 వేల ఎకరాల్లో రాజధాని ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఆలు లేదు..చూలు లేదు..కొడుకు పేరు సోమలింగం అన్నట్లు ఉంది బాబు తీరు. ఉందని ఎద్దేవా చేశారు చంద్రబాబు గాల్లో కాదు..మీరు నేలమీద నడవండి అని సలహా ఇచ్చారు. గన్నవరం ఎయిర్పోర్ట్ ఉండగా 5 వేల ఎకరాల్లో ఇప్పుడే మరో ఎయిర్పోర్ట్ ఎందుకని ప్రశ్నించారు. అమరావతికి అంత బిజినెస్ ఉందా.. అంత బిజి...నెస్ ఉందా అని ప్రశ్నించారు. ఏటిఆర్. ఫ్లైట్ లు తప్పా ఒక్క ఇంటర్నేషనల్ ఫ్లైట్ కి దిక్కు లేదన్నారు. రాజధాని కేంద్రం నిర్మించే ప్రాజెక్ట్..మోడీ గల్లా పట్టి లక్ష కోట్లు తీసుకురండి అని హితవు చెప్పారు.రాజధాని పేరుతో అప్పులు చేసి మా నెత్తిన భారం మోపకండి అన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ మనకెందుకు..మోడీ మెడలు వంచి నిధులు తీసుకు రండి అని అని చెప్పారు. మలి దశ 40 వేల ఎకరాల భూ సేకరణను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. విజన్ హౌస్ లోనే పవర్ లేదు.. ఇక మీ విజన్ లో పవర్ ఎక్కడుందో చెప్పాలని డిమాండ్ చేశారు.- 2015 లో ప్రధాని మోడీ అమరావతి వచ్చా వచ్చార- శిలాఫలకం వేసి మట్టి కొట్టి వెళ్ళారు.

**శంకుస్థాపన చేసి 10 ఏళ్లు దాటింది**

మోడీ మల్లి వచ్చి పెద్ద పెద్ద మాటలు చెప్పి వెళ్లారని విమర్శించార- సేమ్ సీన్ రిపీట్ చేశారన్నారు మోడీ మాటలు వినటానికి,చూడటానికి అసహ్యం గా ఉంది- మోడీ మాటలు నమ్మి చంద్రబాబు రాత్ర పడ్డ గోతిలో పగలు పడ్డారని విమర్శించార- మోడిని మళ్ళీ ఎలా నమ్మారో తెలియదు. 2015 లో 33 వేల ఎకరాల భూములు సేకరించారు- మరో 20 వేల ఎకరాల భూమి ఉంది అన్నారు- 54 వేల ఎకరాల్లో రాజధాని కడతాం అన్నార- సింగపూర్,జపాన్, అన్నారు. ఈ పట్టణాలకు దీటుగా అమరావతిని తీర్చిదిద్దారా అంటూ షర్మిల ప్రశ్నించారు. రాజధాని బెస్ట్ లెవెబుల్ సిటీ అన్నారు- 10 ఏళ్ల తర్వాత ఇక్కడికి వచ్చి చూస్తే పిచ్చి మొక్కలు తప్పా ఏమి లేదు. -29 వేల మంది రైతులు త్యాగాలు చేసి భూములు ఇచ్చారు- వారి త్యాగం ఇంత వరకు ఫలించ లేదన్నారు..- భూమి లేని కుటుంబాలు దాదావు 23 వేల మందికి న్యాయం జరగలేదుఈ రోజు రాజధాని నిర్మాణం అంచనా 70 వేల కోట్లకు దాటింది దాదావు 53 వేల కోట్ల టెండర్లు కూడా పిలిచారని ఆమె చెప్పారు.

## రైతులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ఎరువుల సరఫరా

- రైతు ప్రయోజనాలే ముఖ్యం
- ముఖ్యమంత్రి ప్రతిపాదనలతో అనకాపల్లి లో కేంద్ర రైల్వే శాఖ రైలు రేకు పాయింట్ అనుమతి
- రిటైల్ వ్యాపారులకు ఉచిత లారీ రవాణా అవకాశ కల్పనకు కేంద్రానికి ముఖ్యమంత్రి లేఖ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మంగళగిరి లో రాష్ట్ర వ్యవసాయ శాఖ సమావేశ మందిరములో ఎరువుల తయారీ దారులు,రాష్ట్ర టోకు , రిటైల్ వ్యాపారులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఎరువుల పంపిణీ ,లభ్యత నిర్వర్తించాల్సిన పాత్రపై సమన్వయ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు. మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రములోని అన్ని ప్రాంతాల్లో నీటి ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిండి జలకళను సంతరించుకున్నాయన్నారు. ,ఎక్కువ ప్రాంతాలలో కాలువలకు నీటిని విడుదల చేయడం వల్ల వరి నాట్లు, మెట్ట పంటలలో కలుపు ,అంతరకృషి , పై పాటుగా ఎరువులను పంటలకు అందించాల్సి ఉందని చెప్పాను. వ్యవసాయ కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్న ప్రస్తుత పరిస్థితులలో మన రాష్ట్ర రైతాంగ విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఎరువుల లభ్యత విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని వ్యాపారులను కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని తెలిపారు .ఎరువుల లభ్యతకు దోహదపడే తయారీ ,సరఫరా ,రవాణా అంశాలలో ప్రధాన భూమిక పోషిస్తున్న ఎరువుల తయారీ దారులు,రాష్ట్ర హోల్ సేల్ టోకు వ్యాపారులు ,టైల్ – చిల్లర వ్యాపారులతో సంయుక్తంగా సమన్వయ సమావేశం జరిపారు. ఈ సమావేశములో వారు మాట్లాడుతూ రాష్ట్రములో రైతాంగానికి ఎరువుల సరఫరా ,లభ్యతకు అన్ని విధాల సహకారం అందిస్తామని సంయుక్త ప్రకటన విడుదల చేసారు. ఎరువుల తయారీ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు రిటైల్ చిల్లర వ్యాపారులకు నేరుగా రైల్వే గూడ్స్ రేకు పాయింట్ నుండి ఉచిత లారీ రవాణా సౌకర్యం ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు .తద్వారా రిటైల్ వ్యాపారులకు ఎరువులపై రవాణా ఖర్చు తగ్గుతుందని తెలిపారు డిల్లీ రావు తెలిపారు.,ఎరువుల అమ్మకం ధరల విషయంలో ప్రధాన అంశంగా ఉన్న రవాణా ఖర్చును తగ్గించే ఉద్దేశంతో ,కేంద్ర ప్రభుత్వమునకు ప్రతిపాదించిన మూడు రైల్వే గూడ్స్ రేకు పాయింట్లు అయిన హిందూపూర్ ,అనకాపల్లి మరియు మదనపల్లి లలో అనకాపల్లి కి కేంద్రం అనుమతి మంజూరు చేసిందని తెలుపుతూ ,డిల్లీ రావు రాష్ట్ర రైతాంగం తరువున ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అనుమతుల చివర దశలో వున్న మిగిలిన రెండిటికి కూడా మంజూరు త్వరలో పూర్తి అవుతాయి అన్నారు. తయారిదారుల నుండి నేరుగా రిటైల్ వ్యాపారులకు ఉచిత లారీ రవాణా కొరకు కేంద్రం తో ముఖ్య మంత్రి సంప్రదిస్తున్నట్లు డిల్లీ రావు సమావేశంలో తెలిపారు. ఈఎరువుల సరఫరా విషయములో సంచాలకులు డిల్లీ రావు చూపుతున్న ప్రత్యేక చొరవ , వ్యాపారులకు ,తయారీ దారులకు ,ప్రభుత్వానికి జరువుతున్న సమన్వయము సంబంధించిన విషయంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశములో రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కార్యాలయ అదనపు సంచాలకులు వి వి విజయలక్ష్మి ,సంయుక్త సంచాలకులు ఎరువులు కృష్ణదాస్ ,ఉప సంచాలకులు వెంకటేశ్వర రావు,14 కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాతృ భాష అమ్మ... రాజ భాష హిందీ పెద్దమ్మ



- వ్యాపారానికీ, పాపులారిటీకీ హిందీ కావాలి... నేర్చుకోవడానికి మాత్రం వద్దా?
- రాజకీయాల కోసం మాత్రం హిందీని వ్యతిరేకిస్తాం
- హిందీ మన ఉనికికి బలం
- హిందీని వ్యతిరేకించడం భవిష్యత్ తరాల అభి వృద్ధిని అడ్డుకోవడమే
- హైదరాబాద్‌లో జరిగిన రాజ భాషా విభాగం స్వర్ణోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మనం మాట్లాడే ప్రతి భాష జీవ భాషే.. రాజ భాష మాత్రం హిందీనే. మనం ఇంట్లో మాట్లాడుకునేందుకు మాతృ భాష ఉంటే, ఇంటి సరిహద్దు దాటితే మాట్లాడుకోవడానికి హిందీ అవసరం అవుతుంది. మనమంతా విడిపోవడానికి దారులు వెతుకొంటుంటే దేశం మొత్తాన్ని ఏకం చేయడానికి హిందీ దారులు వెతుకుతుంది. అలాంటి భాషను స్వాగతిస్తున్నాను. హిందీ మనది.. హిందీని ప్రేమిద్దాం.. హిందీని ముందుకు తీసుకువెళ్దామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలువునిచ్చారు. మాతృ భాష అమ్మ అయితే రాజ భాష హిందీ పెద్దమ్మ లాంటిదన్నారు. శుక్రవారం హైదరాబాద్, గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో జరిగిన రాజ్య భాషా విభాగం స్వర్ణోత్సవ సమ్మేళనంలో విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ వైస్ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ దేశ ప్రజలందరికీ రాజ భాష స్వర్ణోత్సవ శుభాకాంక్షలు. మన దేశం రకరకాల సంస్కృతులు, సంప్రదాయాల సమ్మేళనం. మనం తాగే నీటి రుచి ప్రతి కిలోమీటర్ కి మారిపోతే, మనం మాట్లాడే భాష మాత్రం ప్రతి అడుగుకీ మారిపోతుంది. ఈశాన్య రాష్ట్రం అయిన అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో 50కి మించి భాషలు వాడుకలో ఉన్నాయి. వారంతా కామన్ ల్యాంగ్వేజ్ గా మాత్రం హిందీనే వాడతారు. మన దేశాన్ని బ్రిటీష్ వారు పాలిస్తున్న సమయంలో ఐరోపా ఖండం నుంచి ఎన్నో మిషనరీలు తెలుగు రాష్ట్రాలకి వచ్చాయి. తెలుగు భాషా పితామహులు శ్రీ గిడుగు రామ్మూర్తి పంతులు గారి వద్ద ఉత్తరాంధ్ర గిరిజన భాష అయిన సవర నేర్చుకుని ఆ భాషలో వారి ధార్మిక గ్రంథాలు అనువదించారు. మన భాషలు నేర్చుకోవాలన్న ఆసక్తి విదేశీయులకి ఉంటుంది. ఉద్యోగాలు, వ్యాపారాల కోసం ఇతర దేశాలకి వెళ్లినప్పుడు అక్కడ భాషలు నేర్చుకుంటున్నాం. మన దేశానికి చెందిన హిందీ భాష నేర్చుకోవడానికి మాత్రం భయపడుతున్నాం. హిందీ నేర్చుకునేందుకు ఎందుకు దాక్కుంటున్నాం? హిందీని ఎందుకు ద్వేషిస్తున్నాం? హిందీ నేర్చుకోమని ఎవరినీ బలవంతం చేయడం లేదు. హిందీ ఎవరైనా తేలికగా అర్థం చేసుకోగలిగే భాష. ఉద్యోగాల్లో లబ్ధి కోసం, సామాజిక మాధ్యమాల్లో పాపులర్ అవడం కోసం హిందీని వాడుకుంటాం. హిందీ ద్వారా లాభం ఉన్నప్పుడు దాన్ని ఏ సంకోచం లేకుండా ఉపయోగిస్తున్నాం. అదే హిందీని చిల్లర రాజకీయాల కోసం వ్యతిరేకిస్తున్నాం.

**పర్షియన్, ఉర్దూ భాషల్ని ఆమోదిస్తున్నాం... హిందీని బలవంతంగా రుద్దుతున్నారంటున్నాం**

నాగరికత ముసుగులో ఆంగ్లం మనది అనుకుంటున్నాం. హిందీని మాత్రం మనది అని అనుకోవడం లేదు. ఒక బెంగాలీ గీతం జాతీయ గీతం అయ్యింది. ఒక పంజాబీ అయిన భగత్ సింగ్ భారతదేశానికి పోరాట స్ఫూర్తి అయ్యారు. రాజస్థాన్ లోని మహా రాణా ప్రతాప్ దేశ సరిహద్దులకు రక్షణ అయ్యారు. డాక్టర్ అబ్దుల్ కలాం గారు మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ఎదిగారు. మద్రాస్ ప్రెసిడెన్సీ ద్రావిడ ప్రాంతానికి చెందిన పింగళి వెంకయ్య గారు చేసిన మువ్వన్నెల జెండా భారత దేశానికి తిరంగ అయ్యింది. విద్య, వైద్యం, వ్యాపార అవసరాల కోసం అన్ని భాషలు, మాండలికాల గోడల్ని చేధించుకుంటూ వెళ్లిపోతున్నాం. ఇలాంటి సమయంలో హిందీ వ్యతిరేకత రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుంది. హిందీ నేర్చుకోవడం మన ఉనికి కోల్పోవడం కాదు. మన ఉనికికి మరింత బలాన్ని చేకూర్చడం. మరో భాషని అంగీకరించడం ఓడిపోవడం కాదు.. కలసి ప్రయాణం చేయడం. హిందీ రాజ భాషగా ఉండడం సబ్మిషన్ కాదు యాడిషన్. ఆంగ్ల భాష చేర్చుకుని ఐటీ రంగంలో అభివృద్ధి సాధించాం. దేశంలో థర్డ్ హయ్యస్ట్ ల్యాంగ్వేజ్ నేర్చుకోవడం వల్ల ఉపయోగాలే ఉంటాయి. పర్షియన్, ఉర్దూ భాషలను ఆమోదించి హిందీని మా మీద రుద్దుతున్నారని మాట్లాడడం అవివేకం. హిందీ సినిమా వ్యాపార ఆదాయంలో 31 శాతం హిందీలోకి అనువాదమైన దక్షిణ భారత భాషా చిత్రాల ద్వారానే వస్తోంది. తద్వారా దక్షిణాది చిత్ర పరిశ్రమకి ఆదాయం కూడా వస్తుంది. వ్యాపారానికి హిందీ కావాలి. నేర్చుకోవడానికి మాత్రం వద్దు అనే ధోరణి తగదు. హిందీ భాష పట్ల నాకున్న గౌరవం, కమిట్మెంట్ చూపేందుకే నేను ఖుషీలో ఏ మేరా జహా.. పాట పెట్టాను. మాతృ భాష తెలుగు అయితే రాజ భాష హిందీ అని చెప్పే ప్రయత్నం చేశా అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణకు చెందిన హిందీ భాషావేత్త మాణిక్యాంబ గారు, తమిళనాడుకు చెందిన హిందీ భాషావేత్త అనంతకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరికి భారీగా వరద నీరు... కంట్రోల్ రూం నెంబర్లు

ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి వరద ప్రవాహం పెరుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) ఎండి ప్రఖర్ జైన్ శుక్రవారం వెల్లడించారు. నదిలో నీటిమట్టం పెరుగుతున్న దృష్ట్యా, గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలు, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 37.2 అడుగులకు చేరుకుందని ప్రఖర్ జైన్ తెలిపారు. అదేవిధంగా, ధవళేశ్వరం వద్ద ప్రస్తుతానికి ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 2.9 లక్షల క్యూసెక్కులుగా నమోదైందని పేర్కొన్నారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో, దిగువ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకో వాలని ఏపీఎస్‌డీఎంఏ హెచ్చరించింది. వరద పరిస్థితుల దృష్ట్యా, ప్రజలు అత్యవసర సహాయం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# 'జనాభా'పై ప్రభుత్వం సర్వే

అమరావతిః ప్రపంచవ్యాప్తంగా జనాభా నియంత్రణకు గత మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. దీంతో పెరుగుదల తగ్గడంతో మున్ముందు యువత కొరతను ఎదుర్కోవాల్సి ఉంటుందని భావించిన ఏపీ ప్రభుత్వం ముందే ప్రజలను మేల్కొలుపుతోంది. ఈ నేపథ్యంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతోంది.

జనాభా పెరుగుదల అవసరంపై సీఎం చంద్రబాబు కొద్ది నెలలుగా చేస్తున్న ప్రకటనలు అన్ని వర్గాలను ఆలోచింపజేస్తున్నాయి. దీనిపై విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు స్పందించి ఓ నిర్ణయాన్ని తీసుకున్న విషయం తెలిసిందే. తన పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో దంపతులకు వరుసగా ముగ్గురు ఆడబిడ్డలు వుడితే రూ.50 వేలు, వరుసగా ముగ్గురు మగబిడ్డలు వుడితే ఆవు, దూడ ఇచ్చి సాయం చేస్తానని ప్రకటించారు. ఇలా ఇప్పటి వరకు 16 కుటుంబాలకు ఎంపీ సాయం అందించారు.

ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణ: ప్రస్తుతం 9 ప్రశ్నలపై క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరువుతోంది. భావితరాలకు మంచి సమాజం అందించేందుకు జనాభా నిర్వహణ విధానం రూపొందించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం ప్రతి జిల్లాలో సర్వే ప్రారంభించింది. 9 ప్రశ్నలకు ప్రజల అభిప్రాయాలు తీసుకుంటోంది.

తొమ్మిది ప్రశ్నలు ఇవే: ఈ రోజుల్లో ఒక కుటుంబానికి ఎంతమంది పిల్లలు అనుకూలమని మీరు భావిస్తున్నారు?

పిల్లల సంఖ్య, యువ జనాభా తగ్గుతుందనే విషయం మీకు తెలుసా?

యువ జనాభా తగ్గడానికి కారణం ఏంటని మీరు భావిస్తున్నారు?

ఒకరి కంటే ఎక్కువమంది పిల్లలు ఉండాలనుకునే దంపతులకు ఎదురయ్యే ప్రధాన సవాళ్లు ఏమిటి? వృాఎద్ధులకు అత్యవసరంగా కావాల్సిన మద్దతు ఏమిటి? ఉమ్మడి కుటుంబంలో పిల్లలు పెరగడం మంచిదని మీరు అనుకుంటున్నారా ?యువత తమ కుటుంబాన్ని, జీవితాన్ని ప్రణాళికబద్ధంగా చేయడంలో ఏం సహాయపడుతుంది? ఉద్యోగంలో ఉన్న మహిళలు పని, కుటుంబ బాధ్యతల నిర్వహణలో ప్రభుత్వ మద్దతు ఏ విధంగా ఉండాలి? ప్రజలు ఎక్కువమంది పిల్లలు కలిగి ఉండేందుకు ప్రభుత్వ మద్దతు ఏ విధంగా ఉండాలి? జనాభా లెక్కలది కీలక పాత్ర: సామాజిక, ఆర్థిక కార్యక్రమాల అమలులో జనాభా లెక్కలది కీలక పాత్ర. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పథకం అమలు చేయాలని భావించినా జనాభాను ప్రామాణికంగా తీసుకుంటాయి. ఆర్థిక సంఘం నిధులు జనాభా ప్రాతిపదికనే ఆయా వర్గాలకు కేటాయిస్తారు. అందుకే జనాభా లెక్కలు చాలా కీలకంగా మారింది. 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు కొవిడ్ నేపథ్యంలో ఆగింది. 2026 మార్చిలో జన గణన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆ మేరకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. 2027లో కొత్త లెక్కలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం 2011 జనాభా లెక్కలను ప్రామాణికంగా తీసుకొని వివిధ కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తున్నారు.

# జీఎస్టీ వసూళ్లలో ఏపీ రోల్ మోడల్‌గా ఉండాలి

- డేటా అనలటిక్స్ ద్వారా పన్నుల విశ్లేషణ
- డేటా లేక్ ద్వారా అన్ని శాఖల సమాచారం ఒక్క చోటుకే
- కేంద్ర- రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జీఎస్టీ వసూళ్లలో ఏపీ దేశానికి రోల్ మోడల్‌గా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పన్ను ఎగవేతలు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. శుక్రవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన కేంద్ర- రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ బాబు.ఏ, కేంద్ర రాష్ట్రాల జీఎస్టీ అధికారులు హాజరయ్యారు. డేటా అనలటిక్స్ లాంటి సాంకేతికతను వినియోగించి ఎగవేతలను అడ్డుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమర్ధవంతమైన పన్ను వసూళ్ల ప్రక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని సీఎం సూచించారు. అది ప్రజల సంక్షేమానికి, అభివృాఎద్ధికి ఉపకరించాలని సీఎం అన్నారు. దీనికోసం జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర- రాష్ట్రాల అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలన్నారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలని అన్నారు. వస్తున్న పన్ను వసూళ్ల సమాచారాన్ని డేటా అనలటిక్స్ ద్వారా విశ్లేషించాలని ముఖ్యమంత్రి అన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం లాంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఏపీలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**డేటా లేక్ ద్వారా సమాచారం పంచుకుంటాం**

ప్రతీ వ్యవస్థా సమర్ధవంతంగా పని చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, పెట్టుబడులను ఆకర్షించటంలో ఏపీ దేశంలో 4 స్థానంలో ఉందని... అన్ని రంగాల్లోనూ ఏపీ బెస్ట్ గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ను అభివృాఎద్ధి చేసినందు వల్లే తెలంగాణా రాష్ట్రానికి 75 శాతం మేర ఆదాయాన్ని తెచ్చిపెడుతోందని ఏపీలోని విశాఖ, విజయవాడ, తిరుపతి లాంటి నగరాలు కూడా అదే స్థాయికి చేరుస్తామని అన్నారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరక్కుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల సమాచారాన్ని ఒకచోటకు చేర్చి డేటా లేక్ ను రూపొందిస్తుందని ఈ సమాచారాన్ని కేంద్ర జీఎస్టీ అధికారులకూ అందుబాటులోకి తెస్తామన్నారు.

రాష్ట్రానికి రావాల్సిన వనరులు సమృాఎద్ధిగా ఉంటే ప్రతీ చిన్న అంశానికీ కేంద్రం వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు.

సీఐఐ లాంటి సంస్థలతో కలిసి పన్ను ఎగవేతల్లేకుండా అవగాహన కల్పించాలని... అప్పటికీ అదువులోకి రాకపోతే కఠినంగా వ్యవహరించాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృాఎద్ధి నమోదు అయ్యిందని అధికారులు సీఎంకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు కానున్న జీఎస్టీ ట్రిబ్యునల్స్ ద్వారా పన్ను వివాదాలు పరిష్కారం అవుతాయని అధికారులు తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమిని కేటాయించాలని కేంద్ర అధికారులు ముఖ్యమంత్రికి విన్నవించారు.

## బీసీ రిజర్వేషన్లపై
# బీసీ సంఘాల హర్షం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంఘాల కృతజ్ఞతలు
- ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో సీఎం కలిసిన బీసీ నేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బీసీ సంఘం నాయకులు. ఈ మేరకు శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బీసీ సంఘాల నాయకులు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేసిన బీసీ సంఘం నాయకులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్. కృష్ణయ్య, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, బీసీ సంఘం నాయకులు. సీఎంను కలిసిన వారిలో బీసీ నేతలు కుజ కృష్ణ విద్యా సత్యం నీల వెంకటేష్ జిల్లపల్లి అంజి తదితర బీసీ సంఘాల నేతలు ఉన్నారు.

# కాకినాడ వైద్య కళాశాలలో కీచకులపై క్రిమినల్ కేసులు

- కాకినాడలోని రంగరాయ వైద్యకళాశాల ఘటనలో అధికారుల చర్యలు
- లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణలపై నలుగురి సస్పెన్షన్
- బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టామన్న జిల్లా ఎస్పీ, కలెక్టర్




కాకినాడ : కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల అంశం తీవ్ర దుమారం రేపింది. 50 మందికిపైగా బాధితుల ఫిర్యాదుతో విచారణ చేపట్టిన కళాశాల అంతర్గత కమిటీ వికృాఎత చేష్టలకు పాల్పడిన నలుగురు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేసింది. అనంతరం నలుగురినీ అరెస్టు చేసి పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు.కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో బీఎస్సీ, డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ కోర్సుల విద్యార్థినుల పట్ల కొందరు సిబ్బంది లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అంశం బయటపడింది. ల్యాబ్ సహాయకుడుతో పాటు మరో ఉద్యోగి వికృాఎత చేష్టలపై ప్రిన్సిపల్ విష్ణువర్ధన్కు ఫిర్యాదు అందింది. ఈ నెల 8న కొందరు విద్యార్థినులు ఫ్యాకల్టీ వద్ద విలపించడంతో కళాశాల అంతర్గత కమిటీ ద్వారా విచారణ జరిపించారు.

50 మందికిపైగా బాధితుల ఫిర్యాదు : మైక్రోబయాలజీ, పాథాలజీ, బయో కెమిస్ట్రీ విభాగాల్లో కొందరు సిబ్బంది తమ పట్ల అసభ్యంగా వ్యవహరించిన తీరును దాదావు 50 మంది విద్యార్థినులు కమిటీ ముందు చెప్పారు. తాను శాశ్వత ఉద్యోగినని, ఎవరూ ఏమీ చేయలేరని ల్యాబ్ సహాయకుడు విద్యార్థినులను బెదిరిస్తున్నట్టు తెలిసింది. కొంత మంది ల్యాబ్ అసిస్టెంట్లు విధులకు మద్యం తాగి వస్తున్నారని కూడా కమిటీకి చెప్పారు. పారా మెడికల్ సిబ్బంది తమను లైంగికంగా తీవ్రంగా వేధిస్తున్నారని అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఫోటోలు తీసి బెదిరింపులకు గురి చేస్తున్నారని ఈనెల 8న వైద్య కళాశాల ఫ్యాకల్టీ వద్ద విద్యార్థులు చెప్పి విలపించారు. అలాగే ప్రిన్సిపాల్ కు ఓ విద్యార్థిని మెయిల్ ద్వారా తమ గోడు వెళ్లబోసుకుంటూ ఫిర్యాదు చేసింది.

విచారణ చేపట్టిన కళాశాల అంతర్గత కమిటీ వికృాఎత చేష్టలకు పాల్పడిన నలుగురు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు వేసింది. అనంతరం రంగంలోకి దిగిన పోలీసులు రంగరాయ వైద్య కళాశాల బీఎస్సీ నర్సింగ్, డిప్లమో ఇన్ల్యాబ్ టెక్నాలజీ విద్యార్థినులను వేధించిన పారామెడికల్ సిబ్బంది నాలుగురిని అరెస్ట్ చేశారు. ల్యాబ్ సహాయకుడిగా పనిచేస్తున్న కళ్యాణ చక్రవర్తి, మైక్రో బయాలజీ ల్యాబ్ టెక్నీషియన్ జిమ్మీ రాజు, బయోకెమిస్ట్రీ ల్యాబ్ టెక్నీషియన్ గోపాలకృాఎష్ణ, పాథాలజీ ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ముగ్గురిని జీజీహెచ్ ప్రాంగణంలో ల్యాబుల వద్ద అదువులోకి తీసుకున్న పోలీసులు, విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్టు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న కళ్యాణ చక్రవర్తిని మధ్యాహ్నం 2:30 కు పట్టుకున్నారు.

కఠిన చర్యలకు చంద్రబాబు ఆదేశం : తూర్పుగోదావరి జిల్లా కాకినాడలోని రంగరాయ వైద్యకళాశాల ఘటనపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినుల పట్ల లైంగిక వేధింపుల ఘటనకు సంబంధించి వైద్యారోగ్యశాఖ అధికారులు సీఎంకు నివేదిక అందించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. కాకినాడ జీజీహెచ్లో విద్యార్థినులకు లైంగిక వేధింపుల ఘటనపై హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. లైంగిక వేధింపుల ఘటనపై కాకినాడ ఎస్పీతో ఫోన్లో మాట్లాడారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలపై ఇలాంటి చర్యలకు పాల్పడేవారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.నేను ఇక్కడ విధుల్లో జూన్ 23న చేరాను. అప్పటి నుంచి ఈ విషయాలు నా దృాఎష్టికి రాలేదు. జులై 8న కొంతమంది విద్యార్థులు నా వద్దకు వచ్చారు. వారిలో ఇద్దరు ముగ్గురు ల్యాబ్ అటెండెంట్గా పనిచేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి తమతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ఏదైనా చెప్పాలంటే భుజాలపై చేతులు వేసి తట్టి చెవ్తున్నారని తెలిపారు. తరువాత రోజు ఉదయం చక్రవర్తిని పిలిపించి హెచ్చరించాను. పద్ధతి మార్చుకోవాలని సూచించాను. అతను సైతం సరే అన్నారు. – డాక్టర్ శ్రీవాణి, ప్రొఫెసర్ అండ్ హెచ్వోడీ, కాకినాడ

స్పందించిన మహిళా కమిషన్ ఛైర్పర్సన్ : వైద్య విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై మహిళా కమిషన్ ఛైర్పర్సన్ రాయపాటి శైలజ స్పందించారు. వేధింపులపై ఫిర్యాదు చేసిన విద్యార్థినులను శైలజ అభినందించారు. స్థానిక అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఫిర్యాదుని సుమోటోగా తీసుకుని కలెక్టర్, ఎస్పీ, డీఎంఅండ్హెచ్వో, డీఎంఈకి నోటీసులు పంపారు. నిందితులకు కఠినశిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.50 మంది విద్యార్థినులు ఫిర్యాదు : కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో లైంగిక వేధింపుల ఘటన బాధ్యులను సస్పెండ్ చేశామని జిల్లా కలెక్టర్ షన్మోహన్ తెలిపారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టామన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ నెల 9న ప్రిన్సిపల్కు స్టూడెంట్ నుంచి మెయిల్ వచ్చిందన్నారు. నలుగురు వేధిస్తున్నారని 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. గతంలో జరిగాయా? అనే కోణంలో : బయోకెమిస్ట్రీ ల్యాబ్లో ఉన్న కల్యాణ్ చక్రవర్తిపై ఎక్కువ ఫిర్యాదులు అందాయన్నారు. వాట్సాప్లో అసభ్య మెసేజ్లు, వ్యాఖ్యలు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. కళాశాలలో ఎస్జీవో, ఎంబీబీఎస్తో కూడిన ఇంటర్నల్ కమిటీ ఉందని తెలిపారు. కల్యాణ్ చక్రవర్తి, జమ్మిరాజు, గోపాలకృాఎష్ణ, ప్రసాద్పై చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సస్పెండ్ అనంతరం విచారణ చేపట్టామన్నారు. కళాశాలలో ఇలాంటివి గతంలో జరిగాయా అనే కోణంలోనూ విచారణ చేపట్టామన్నారు. వేధింపులపై మెయిల్ పంపిన అమ్మాయిని అభినందిస్తున్నాం అని వెల్లడించారు. రంగరాయ ఘటనపై మూడు ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. వన్ టౌన్ పీఎస్లో 2, టూ టౌన్లో ఒక ఫిర్యాదు అందాయన్నారు. నలుగురినీ అదువులోకి తీసుకుని కేసులు నమోదు చేశామన్నారు. నిందితులపై 705 సెక్షన్ కింద కేసు తీసుకున్నట్టు చేసినట్టు ఎస్పీ బిందుమాధవ్ చెప్పారు.

# ముహూర్తం ఖరారు



- ఈ నెల 14 నుంచి తెలంగాణలో కొత్త రేషన్‌కార్డుల జారీ
- రాష్ట్రవ్యాప్తంగా 2.4లక్షల కొత్త రేషన్‌కార్డుల పంపిణీ
- 11.30లక్షల మందికి ప్రయోజనం
- తుంగతుర్తిలో ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: తెలంగాణలో కొత్త రేషన్కార్డుల జారీకి ముహూర్తం ఖరారైంది. ఈనెల 14న తుంగతుర్తిలో సీఎం రేవంతడ్డి చేతులమీదుగా రేషన్కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.4లక్షల కొత్త రేషన్కార్డులను పంపిణీ చేయనున్నారు. దీని ద్వారా 11.30లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రంలో గత ఆరు నెలల్లో 41 లక్షల మందికి ప్రభుత్వం కొత్తగా రేషన్ పంపిణీ చేసింది. త్వరలో పంపిణీ చేయనున్న వాటితో కలిపి రేషన్కార్డుల సంఖ్య 94,72,422కి చేరనుంది. మొత్తంగా 3.14కోట్ల మందికి లబ్ధి చేకూరనుంది.

# మహేంద్రతనయకు మోక్షం

- తీరనున్న సిక్కోలు వాసుల కష్టాలు
- జలాశయం నిర్మాణానికి మంత్రిమండలి ఆమోదం వేల ఎకరాలకు సాగు నీరు అందించనున్న ప్రాజెక్టు



టెక్కలి : శ్రీకాకుళం జిల్లాకు అత్యంత కీలకమైన మహేంద్రతనయ ఆఫ్షోర్ జలాశయాన్ని పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ప్రాజెక్టు పనులకు ఆమోదం తెలిపింది. దాదావు రెండు దశాబ్దాలుగా మాటలకే పరిమితమైన ప్రాజెక్టు పనులు పట్టాలెక్కనున్నాయి.

ఐదేళ్లు అంచనాలతోనే సరిపెట్టారు: గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐదేళ్ల పాటు రిజర్వాయర్ పనులను కాగితాలకే పరిమితం చేసింది. తట్టెడు మట్టి తీసిందిలేదు. 2021–22లో 852.44 కోట్ల రూపాయలకు సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపినా దీనికి సంబంధించిన పనులు మాత్రం జరగలేదు. అప్పటి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రి సీదిరి అప్పలరాజు జలాశయాన్ని పూర్తి చేసి సాగునీరు ఇస్తామని మాటలతోనే సరిపెట్టారు. రిజర్వాయర్ సామర్థ్యం 1.860 టీఎంసీలు, ఆయకట్టు 24 వేల 600 ఎకరాలు. ఎల్ఎంసీ 11.125 కిలో మీటర్లు. ఆర్ఎంసీ: 10.125 కిలో మీటర్లు. కూటమి ప్రభుత్వం రాకతో రెక్కలు: కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే శ్రీకాకుళం జిల్లాలో సాగునీటి వ్యవస్థలకు ఊపిరిలూదింది. మహేంద్రతనయ ఆఫ్షోర్ ప్రాజెక్టును మంత్రి అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదే విధంగా ప్రాజెక్టు గురించి అధికారులతో సమీక్షించారు. ఏడాదిలోగా ప్రాజెక్టుని పూర్తి చేసి నీటిని అందిస్తామని రైతులకు మాటిచ్చారు. ఇదే దిశగా కేబినెట్ సమావేశంలో ప్రాజెక్టు పనులకు ఆమోదం తెలపడంతో ఆయకట్టు రైతుల్లో ఆశలు మళ్లీ చిగురించాయి.

తీరనున్న సాగునీటి కష్టాలు: మహేంద్రతనయ ఆఫ్షోర్ ప్రాజెక్టు పూర్తయితే పలాస–కాశీబుగ్గ పట్టణాలకు తాగునీటి అవసరాలకు 0.108 టీఎంసీలు, సాగునీటికి 1.890 టీఎంసీల నీటిని వినియోగించుకునే అవకాశం ఉంటుంది. దీని ద్వారా పలాస, నందిగాం, మెళియావుట్టి మండలాలకు కలిపి 24 వేల 600 ఎకరాలకు సాగునీటి కష్టాలు తీరనున్నాయి.ఆఫ్షోర్ జలాశయ ప్రాజెక్టును జలయజ్ఞంలో భాగంగా మెళియావుట్టి మండలం చాపర వద్ద అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగత వైఎస్ రాజశేఖర్రెడ్డి 127 కోట్ల రూపాయల అంచనాతో శంకుస్థాపన చేశారు. అనంతరం 466.28 కోట్ల రూపాయలకు సవరించి పరిపాలన అనుమతులు ఇచ్చారు. రెండేళ్లలో ప్రాజెక్టుని పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. అయితే అనంతరం ప్రభుత్వాలు, పాలకులు మారడంతో ప్రాజెక్టుకి సంబంధించిన అడుగులు ముందుకు పడలేదు. 2019 వరకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ కాలనీలు, ఇతర నిర్మాణాలకు 334.44 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు.చేతల్లో చూపిస్తాం: గత వైఎస్సార్సీపీ పాలకుల్లాగా మాటలు చెప్పి ప్రాజెక్టును నిర్వీర్యం చేయమని, ఇచ్చిన మాట ప్రకారం త్వరితగతిన పూర్తిచేసి చేతల్లో చూపిస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ప్రాజెక్టు పూర్తయితే పలాస వాసులకు తాగు, సాగునీటి ఇబ్బందులు తీరుతాయని చెప్పారు. సీఎం చంద్రబాబు చొరవతోనే మహేంద్రతనయ ఆఫ్షోర్ జలాశయం పనులకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందన్నారు. అందుకు కృాఎతజ్ఞతలు తెలుపుకుంటున్నామని ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అభినందలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర హోం శఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.బండి సంజయ్ వుట్టిన రోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఉప రాష్ట్రపతి జగదీశ్ ధన్కడ్, హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలువుతూ సందేశం పంపారు. అమిత్ షా కొద్దిసేపటి క్రితం బండి సంజయ్ కు ఫోన్ చేసి బర్త్ డే విషేశ్ తెలి పారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతిలు బండి సంజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సోషల్ మీడియాలో తప్పడు పోస్టులపై హోంమంత్రి అనిత వార్నింగ్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత జగన్ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా ఏరులై పారేదని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలవూడి అనిత ఆరోపించారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నామని ఉద్ఘాటించారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్గా మార్చుదామని దిశానిర్దేశం చేశారు. విద్యరంగానికి తమ ప్రభుత్వం అనేక రకాలుగా ప్రోత్సాహం అందిస్తోందని హోంమంత్రి అనిత చెప్పుకొచ్చారు.

సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే చర్యలు

హోంమంత్రి అనిత వార్నింగ్

పి ల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచన

అనకాపల్లి : సోషల్ మీడియాలో అభ్యంతరకర, తప్పుడు పోస్టులు పెడితే, చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలవూడి అనిత స్పష్టం చేశారు. పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. ఆడ, మగ అని తేడా ఉండకూడదని.. తల్లిదండ్రులు ఇద్దరిని సమానంగా చూడాలని సూచించారు హోంమంత్రి అనిత. తాను ఒకప్పుడు టీచర్ని అని చెప్పడానికి గర్వంగా ఉంటుందని హోంమంత్రి అనిత ఉద్ఘాటించారు. మా నాన్న నాకు ఇచ్చిన ఆస్తి చదువు అని చెప్పుకొచ్చారు. శుక్రవారం నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హోం మంత్రి అనిత సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత ప్రసంగించారు. కనిపించే దేవత అమ్మ.. అమ్మను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యను మించిన ఆస్తి లేదని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు.ఇప్పుడు తమ ప్రభుత్వంలో ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. ఒకప్పుడు ప్రైవేట్ స్కూల్లో మాత్రమే పేరెంట్ – టీచర్స్ మీటింగ్స్ జరిగేవని వెల్లడించారు. ఇప్పుడు ఏపీ వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో పేరెంట్ – టీచర్స్ మీటింగ్స్ జరుగుతున్నాయని తెలిపారు. విద్యకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్ సన్నబియ్యం ఉపయోగిస్తున్నామని పేర్కొన్నారు హోంమంత్రి అనిత.గత జగన్ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా ఏరులై పారేదని హోంమంత్రి అనిత ఆరోపించారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నామని ఉద్ఘాటించారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్గా మార్చుదామని దిశానిర్దేశం చేశారు. విద్యని తమ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని చెప్పుకొచ్చారు. ఆ చదువే తనకు రాజకీయాల్లో పెట్టుబడి అయిందని వెల్లడించారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలన్ని అమలు చేస్తున్నామని హోం మంత్రి అనిత ఉద్ఘాటించారు.

మోదకొండమ్మ అమ్మవారికి అనిత వూజలు

అల్లూరి సీతారామరాజు జిల్లాలో హోంమంత్రి వంగలవూడి అనిత పర్యటించారు. పాడేరులో హోంమంత్రికి ఎన్డీఏ కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. పాడేరులో శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించికొని, ప్రత్యేక వూజులు చేశారు. ఆలయ మర్యాదలతో అధికారులు హోం మంత్రికి స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనితకు అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అధికారులు అందజేశారు.

# డ్రగ్స్ నివారణకు ప్రహరీ క్లబ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన, ప్రజాభివృాఎద్ధిలో భాగంగా రాష్ట్రంలో నలుమూలలా పేరుకుపోయిన డ్రగ్ మాఫియాను కూకటివేలతో పెకిలించి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేసే దాంట్లో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను సభ్యులుగా చేస్తూ ప్రహరీ క్లబ్ ను కచ్చితంగా ఏర్పాటు చేయాలని 2024 జూలై నెలలో ప్రభుత్వం ఉత్తర్వులను ఆదేశించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో భాగంగా ప్రతి పాఠశాలలో కూడా ఖచ్చితంగా ప్రహరీ క్లబ్లను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ చైర్మన్ మామిడి రిషికేశ్ రెడ్డి మరియు రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యా కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వరరావుకి, బాలల హక్కుల పరిరక్షణా కమీషను మెంబర్లు బి. వచన్ కుమార్, ఎం. చందన, కే. వందన గౌడ్, ప్రేమలత అగర్వాల్ గారికి కలిసి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రైవేట్ పాఠశాల నందు కచ్చితంగా రాష్ట్ర ఆదేశాలనుసారంగా ప్రహరీ క్లబ్లను ఏర్పాటు చేసి రాష్ట్రంలో డ్రగ్ రూపుమాపడంలో రాష్ట్ర అధికారులు విద్యాశాఖ అధికారులు ముందుండి భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో తమ వంతు పాత్రను పోషించాలని పేర్కొన్నారు.




# హస్తినా కాలుష్యానికి పాలకులే కారణమా?

భారతదేశ రాజధాని ఢిల్లీ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత కాలుష్యభరిత నగరాలలో ఒకటిగా మారింది. వాయు నాణ్యత సూచిక ప్రతిదినం ప్రమాదకర స్థాయిని దాటి పోతుండగా, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా ప్రమాదంలో పడుతోంది. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరూ శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారు. ఇది సహజమైన విపత్తుగా కాదు, మానవ నిర్మిత విపత్తుగా మారింది. గత కొన్ని దశాబ్దాలుగా ఢిల్లీ ప్రజలు ఈ కాలుష్య భయానికి లోనవుతుండగా, ప్రభుత్వాల మార్పు జరిగినా సమస్య మాత్రం ఆగడంలేదు. ప్రజా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ఈ సమస్యకు ఇప్పటికీ శాశ్వత పరిష్కారం కనపడటం లేదు.

ప్రధానంగా శీతాకాలం మొదలయినప్పుడల్లా ఢిల్లీలో వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుంది. పొగ, పొగమంచుల మేళవింపుతో ఢిల్లీ వాయు గుణాత్మకత చాలా దిగజారుతుంది. ఈ కాలుష్యాన్ని తగ్గించేందుకు అనేక చర్యలు తీసుకున్నట్టు ప్రభుత్వాలు చెబుతున్నా, ఫలితాలు కనిపించటం లేదు. ముఖ్యంగా పక్క రాష్ట్రాల్లో ఖరీఫ్ పంట కోత అనంతరం వేసే తెగులు పేరుతో చేసే "పరాళి దహనం" వల్ల ఢిల్లీకి వెళ్లే గాలిలో కలుషితంగా మారుతోంది.

ఢిల్లీ నగరంలో కాలుష్యం ఒక్క శీతాకాలంలోనే కాదు, ఏడాది పొడవునా పెరుగుతూనే ఉంది. అయితే అక్టోబర్ నుండి జనవరి మధ్య కాలంలో అది భయంకర స్థాయికి చేరుకుంటుంది. ఇందుకు ప్రధానంగా సహకరిస్తున్న అంశం వాతావరణ పరిస్థితులు. శీతాకాలంలో గాలి ప్రసరణ మందగిస్తుంది, దీని వల్ల కలుషిత వాయువులు నేల పొరల్లోనే చిక్కుకుపోతాయి. పైగా, హ్యూమిడిటీ ఎక్కువగా ఉండటం వల్ల పొగలు తక్షణమే పైకి ఎగిరిపోకుండా గడ్డకట్టినట్టుగా గాలిలో తేలుతూ ఉంటాయి. ఇది ప్రజల ఆరోగ్యం మీద మరింత తీవ్ర ప్రభావం చూపుతుంది. ఉదయాన్నే బస్టాప్ వద్ద నిలబడే చిన్నపిల్లల నుండి, పొద్దున్నే వ్యాయామానికి వెళ్లే వృద్ధుల వరకూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడే పరిస్థితి కనిపిస్తోంది. ఢిల్లీ నగర ప్రజలకు ఇది ఇప్పుడు సహజంగా మారిపోయింది. కానీ దీని వెనక ఉన్న ప్రమాదం చాలా గొప్పది. లాంగ్ టెర్మ్లో ఇది క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఆస్తమా, నరాల బలహీనత వంటి అనేక తీవ్రమైన సమస్యలకు దారితీస్తోంది. ఢిల్లీ కాలుష్యానికి కారణాలు అనేకం ఉన్నాయి. వాటిలో ఒకటి వాహనాల పెరిగిన సంఖ్య. దేశ రాజధానిగా ఉండటం వల్ల ప్రతి రోజూ లక్షలాది వాహనాలు రోడ్డుపై నడుస్తున్నాయి. వీటి నుంచి వెలువడే కార్బన్ మోనోఆక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి వాయువులు వాతావరణంలో కలుషితతను పెంచుతున్నాయి. ప్రభుత్వాలు సిఎన్జి బస్సులు, మెట్రో రైలు వంటి పర్యావరణ అనుకూల రవాణా మార్గాలను ప్రవేశపెట్టినప్పటికీ, జనాభా పెరుగుదలకి అనుగుణంగా అవి సరిపోవడం లేదు. ప్రతి ఇంటికి ఒక్కో కారు, బైక్ ఉండటం వల్ల ప్రయాణ అవసరాలు పెరగడమే కాకుండా, వాహనాల నుంచి వెలువడే కాలుష్య స్థాయి కూడా పెరుగుతోంది. మోటారు వాహనాల పరిశ్రమ నుంచి వచ్చే పొగ అనేక రకాల ప్రమాదకర రసాయనాలను వదులుతుంది. ఇవి వాయు నాణ్యతను చెరిగించడమే కాక, ఓజోన్ పొరపై కూడా ప్రభావం చూపుతాయి.

ఇంకొక కీలకమైన కారణం పరిసర గ్రామాల వ్యవసాయ విధానాలపై ఆధారపడివుంది. పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో రైతులు తమ పొలాల్లో పంట కోత అనంతరం మిగిలిన పరాళిని తగలబెడతారు. ఇది "స్టబుల్ బర్నింగ్" అనే పేరుతో పిలవబడుతుంది. దీని వల్ల వెలువడే పొగలు వందల కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించి ఢిల్లీ వాయుమండలాన్ని కలుషితం చేస్తాయి. ఇది ప్రతి సంవత్సరం జరిగే సామూహిక వ్యతిరేక చర్యగా భావించవచ్చు. పంటల మిగతా భాగాలను కంపోస్ట్ చేయడం, బయో ఎంజిన్ ఫ్యూయల్గా మార్చడం వంటి ప్రత్యామ్నాయ పద్ధతులు ఉన్నా కూడా రైతులకు అవగాహన లేకపోవడం, ఆర్థిక సహాయం లేకపోవడం వల్ల వారు ఈ పాత పద్ధతిని పాటిస్తున్నారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం.

ఇక్కడ ప్రభుత్వ వైఫల్యం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ప్రతి సంవత్సరం ఇదే కాలంలో కాలుష్యం పెరుగుతుందని తెలిసినా, దాన్ని అడ్డుకునే ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోంది. ఎప్పటికప్పుడు పొగలు వచ్చిన తర్వాతే స్పందించడం వల్ల ప్రజలు పెద్ద స్థాయిలో దెబ్బ తింటున్నారు. దుష్ప్రభావాలు వచ్చిన తర్వాతే స్కూళ్లు మూయడం, వాహనాలపై ఆంక్షలు వేయడం వంటి తాత్కాలిక నిర్ణయాలతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడలేరు. దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండటమే కాక, మునిసిపల్, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. కాలుష్య నియంత్రణ అనేది తాత్కాలిక చర్యలతో కాకుండా దీర్ఘకాలిక వ్యూహాలతో మాత్రమే సాధ్యమవుతుంది. మొదటిగా, ప్రభుత్వాలు బలమైన చట్టాలను తీసుకురావాలి. ప్రస్తుతం ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఉన్న చట్టాలు చాలావరకు సూత్రీకృతమైనవే గాని అమలు విషయంలో చాలా నీరసంగా ఉన్నాయి. అందుకే ఒక ప్రత్యేక కాలుష్య నియంత్రణ చట్టాన్ని తక్షణమే రూపొందించి, పర్యావరణ న్యాయస్థానాల అధికారాన్ని మరింత పెంచాలి. గాలిలో ప్రాణవాయువు స్థాయికి మించిపోయే కాలుష్య స్థాయిని కలిగించే పరిశ్రమలపై వెంటనే అనుమతులు రద్దు చేయాలి. కలుషితత పెంచే నిర్మాణ పనులు, వాహన గ్యారేజీలు, భారీ ట్రాఫిక్ రహదారులను పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా మలచాలి. కాలుష్యం నియంత్రణలో విఫలమైన సంస్థలకు భారీ జరిమానాలు విధించాలి.

ఇంకా ముఖ్యమైన విషయం బయో ప్రత్యామ్నాయాలు. శాస్త్రీయంగా పరిశీలించినపుడు, పారిశ్రామిక ఆధారిత ఇంధనాలు కాలుష్యానికి ప్రధాన మూలాలు. వాటిని పూర్తిగా నియంత్రించకపోయినా, వాటికి ప్రత్యామ్నాయంగా బయో ఫ్యూయల్స్, బయో గ్యాస్, సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీ వంటి పునరుత్పాదక శక్తులపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వాలు ఈ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించాలి. ఊర్వరితమైన ప్రాంతాల్లో బయో ఎంధన ఉత్పత్తి కేంద్రాలు ఏర్పరచాలి. పారిశ్రామిక రంగానికి గ్రీన్ టెక్నాలజీ అమలు తప్పనిసరిగా మార్చాలి. ఇక వ్యవసాయ వ్యర్థాలను తగలబెట్టకుండా వాటిని బయో ఎంధనంగా, ఫెర్టిలైజర్గా మార్చే బృహత్తర ప్లాంట్లను పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో ఏర్పాటు చేయాలి. ఇది రైతులకు ఆదాయాన్ని తెచ్చిపెడుతుంది, కాలుష్యాన్ని తగ్గిస్తుంది. వాహనాల నియంత్రణ విషయంలో తక్షణంగా తీసుకోవాల్సిన చర్య "ఈవీ" వాహనాల ప్రోత్సాహం. సబ్సిడీలు పెంచాలి. ఎలక్ట్రిక్ వాహనాల కోసం ప్రత్యేకంగా చార్జింగ్ స్టేషన్లు నెలకొల్పాలి. ప్రభుత్వ వాహనాలను పూర్తిగా ఈవీ వాహనాలుగా మార్చాలి. పబ్లిక్ ట్రాన్స్పోర్ట్కు ప్రాధాన్యం ఇవ్వాలి. మెట్రో లైన్లు విస్తరించాలి. కార్షేరింగ్, బైక్ షేరింగ్, స్కూటీ షేరింగ్ వంటి నగర అనుకూల రవాణా పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇంకా ముఖ్యంగా, రహదారుల వెంట హరిత సుందరీకరణ చేయాలి. మొక్కలు నాటడం, చెట్లు పెంచడం అనేది తక్షణ పరిష్కారం కాకపోయినా, దీర్ఘకాలికంగా అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం. ప్రతి గృహానికి కచ్చితంగా ఒక మొక్కనైనా నాటేలా కఠిన నిబంధనలు తీసుకురావాలి.

ప్రజలలో చైతన్యం కలిగించడమూ సమానంగా ముఖ్యమైనది. కాలుష్య నివారణ అంటే ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుని బాధ్యత కూడా. ఇంటి వద్ద వృథా పదార్థాలను వేరుచేసి పారేయడం, వాహనాలు శుద్ధంగా ఉండేలా చూసుకోవడం, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం, అవసరంలేని ప్రయాణాల్ని నివారించడం మొదలైన వాటిని ప్రతి ఒక్కరూ పాటించాలి. పాఠశాలల స్థాయిలోనే పర్యావరణ విద్యను తప్పనిసరి చేయాలి. పిల్లలు ఈ అంశాల్లో చైతన్యవంతులవుతే, రేపటి సమాజం మరింత బాధ్యతతో ఉంటుంది. ఇంకొక అవసరమైన మార్గం టెక్నాలజీ వినియోగం. కాలుష్యాన్ని పర్యవేక్షించేందుకు అధునాతన సెన్సార్లు, డ్రోన్ పరికరాలు, గాలి నాణ్యతకు ప్రత్యేక ఆప్లు వంటి వాటిని అభివృద్ధి చేయాలి. ఈ సమాచారం ప్రజలకూ అందేలా ప్రభుత్వ వెబ్సైట్లు, మొబైల్ అప్లికేషన్ల ద్వారా అందించాలి. కాలుష్య హెచ్చరికలు రావగానే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకునేలా చొరవ చూపాలి. హెల్త్ మాస్క్ వినియోగం, ఇంటి వద్ద శుద్ధి పరికరాల వినియోగం వంటి వ్యక్తిగత స్థాయిలో చర్యలు కూడా ప్రోత్సహించాలి. ప్రస్తుతం ఢిల్లీ పరిస్థితి చూసినప్పుడు, ఇది ఏ ఒక్కరి తప్పు కాదు, మొత్తం వ్యవస్థల వైఫల్యమే. కేంద్రం, రాష్ట్రాలు, ప్రజలు, పరిశ్రమలు, వ్యవసాయ రంగం, ప్రతి వర్గం కలసి సమస్యను ఎదుర్కొనాలి. ఇది ఒక అప్రతిహతమైన ఆందోళన. ఒకవేళ తక్షణమే చర్యలు తీసుకోకపోతే, భవిష్యత్తులో ఢిల్లీని నివసించదగిన నగరంగా భావించలేరు. ఇది దేశ రాజధానిగా ఉన్నంత కాలం ఇది దేశ ప్రతిష్ఠకే మచ్చగా ఉంటుంది. కాలుష్యాన్ని నియంత్రించడంలో విజయవంతం అయితే, మనం రేపటి తరం కోసం ఆరోగ్యవంతమైన, జీవించదగిన ప్రపంచాన్ని అందించగలుగుతాము. అదే సమయంలో ఢిల్లీ ఈ విషయంలో ఉదాహరణగా నిలబడితే, దేశంలోని ఇతర నగరాలు కూడా ఇదే మార్గాన్ని అనుసరించవచ్చు.

# నిరంతర కార్యాచరణతోనే 'రైతుకు భరోసా'



సి.రామచంద్ర య్య
శాసనమండలి సభ్యుడు
ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

- కరోనా సమయంలో కోట్ల దేశ ప్రజల ఆకలిని తీర్చిన వ్యవసాయరంగమే
- ఆహార ధాన్యాలు పుష్కలంగా ఉత్పత్తి అవుతున్నదేశం మనది
- అయినప్పటికీ.. రైతుల పరిస్థితి మాత్రం నానాటికీ తీసికట్టుగా మారిన వైనం
- గిట్టుబాటు కాకపోవడంతో వ్యవసాయాన్ని మానుకొంటున్న 76% మంది రైతులు
- కాలయాపనలో డా॥స్వామినాధన్ తో సహా విలువైన సలహాల నివేదికలు

మన దేశంలో 'కరోనా' కారణంగా నాలుగేళ్ల క్రితం దాదాపుగా అన్ని కీలక రంగాల్లో ఉత్పత్తి నిలిచిపోయిన సమయంలో 140 కోట్ల దేశ ప్రజల ఆకలిని తీర్చింది మన వ్యవసాయరంగమే. దేశానికి స్వాతంత్ర్యం లభించిన సమయంలో 25 కోట్ల దేశ జనాభాకు రెండు పూటల తినగలిగే ఆహార ధాన్యాలు పండించే పరిస్థితి లేదు. "పిఎల్-480" అగ్రిమెంటు క్రింద ఇతర దేశాల నుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకునేవాళ్లం. దానిని "షిప్ టు మౌత్" ఎకానమీ అనేవారు. అంటే, విదేశాల నుంచి ఆహార ధాన్యాలు వస్తేనే ప్రజలకు తిండి లభించేది. అటువంటి దుర్భర పరిస్థితులను అధికమించడానికి ప్రభుత్వాలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు కృషి చేశారు. ఫలితంగా, తొలుత హరితవిప్లవం, ఆ తర్వాత క్షీర విప్లవం చోటుచేసుకున్నాయి. ఇవి నిజంగా దేశం సాధించిన గొప్ప విజయం. నేడు పుష్కలంగా ప్రజానీకానికి తిండిగింజలు అందుబాటులోకి రావడమేకాక ఎగుమతులు చేసే అవకాశం ఏర్పడింది. అయితే, ఇదంతా నాణేనికి ఒకవైపు మాత్రమే. ఆహార ధాన్యాలు పుష్కలంగా ఉత్పత్తి అవుతున్నప్పటికీ.. రైతుల పరిస్థితి మాత్రం నానాటికీ తీసికట్టుగానే ఉంటున్నది. వ్యవసాయ రంగం మెరుగుదలకు, రైతుల ఆర్థిక పరిస్థితి పరిపుష్ఠికి తీసుకోవల్సిన చర్యలపై, కార్యాచరణపై ఈ ఏడున్నర దశాబ్దాలలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు వ్యవసాయ రంగంలో నిపుణులైన డా॥స్వామినాధన్ తో సహా ఇతరులు అందించిన వందలాది విలువైన నివేదికలు ప్రభుత్వాలు కాలయాపన చేయడానికి, సమస్యను వాయిదా వేయడానికి మాత్రమే పనికొచ్చాయి.

య ఏడున్నర దశాబ్దాలు దాటినా ఇప్పటికీ వ్యవసాయరంగంపై దాదాపు 60 శాతం మంది ప్రజలు ఆధారపడటం వల్ల వ్యవసాయంపై ఒత్తిడి పెరిగి గిట్టుబాటుకాని వృత్తిగా మారింది. సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీ (సిఎసి) నివేదిక ప్రకారం వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో 76% మంది రైతులు వ్యవసాయాన్ని మానుకొని ఇతర ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల్లోకి మళ్లాలని భావిస్తున్నారు. కానీ, వారికి ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో విధిలేని పరిస్థితులలో నష్టాల్ని, కష్టాల్ని మౌనంగా భరిస్తూ వ్యవసాయం సాగులోనే కొనసాగుతున్నారు.

లి 'సిఎసి' నివేదిక ప్రకారం.. గౌరవప్రదమైన వ్యవసాయవృత్తిని వదిలిపెట్టి మెజారిటీ రైతాంగం ఇతర రంగాలలోకి వెళ్లాలని అనుకోవడానికి పలు కారణాలు ఉన్నాయి. అందులో ముఖ్యంగా.. వ్యవసాయం ద్వారా తగిన ఆదాయం లభించకపోగా తమకు అప్పు మిగలడంబీ వ్యవసాయం కొనసాగిస్తే.. తమ భవిష్యత్ మరింత దుర్భరంగా మారుతుందేమోనన్న భయాందోళనలుబీ తరచుగా కరవు, వరదలు, చీడపీడల రూపంలో కలుగుతున్న అపార నష్టాలుబీ ప్రభుత్వాల నుంచి పంట నష్టపరిహారం అందించడంలో గానీ, కనీస మద్దతు ధరలు కల్పించడంలో గానీ ఆశించిన మేర సహాయ సహకారాలు లేకపోవడంబీ అప్పులు, ఇతరత్రా సమస్యల వల్ల కుటుంబంలో పెరుగుతున్న ఆర్థిక వత్తిళ్లు, అశాంతి. వీటితోపాటు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడులు సకాలంలో లభించకపోవడం, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో లేకపోవడం, అష్టకష్టాలు పడి పంట పండిస్తే వాటికి కనీస మద్దతు ధర లభించకపోవడం, మార్కెట్లో దళారుల బెడద, సరైన ధర వచ్చేవరకు పంట ఉత్పత్తిని భద్రపర్చుకొనే గిడ్డంగుల సదుపాయం లేకపోవడం, నష్టానికి తమ ఉత్పత్తులను అయిన ధరకు అమ్ముకోవాల్సిన అనివార్యతలు.. ఇంకా అనేక సమస్యలు, సవాలక్ష కారణాలు దశాబ్దాల తరబడి భారత రైతాంగాన్ని వేధిస్తున్నాయి. దేశంలో రైతుల పరిస్థితి దాదాపుగా అన్ని చోట్లా ఒకే విధంగా ఉంటోంది.

లి రైతులను అన్ని విధాలుగా ఆదుకొని 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2016లో ఎన్డీఏ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ.. ఇప్పటివరకూ ఆచరణలో ఆ హామీ పూర్తిగా నెరవేరలేదు. డా॥ స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు పంట వ్యయానికి 50% కలిపి కనీస మద్దతు ధర అందిస్తామన్న హామీ నేటికీ ఆచరణలోకి రాలేదు. పైగా, ఆ ఫార్ములాను అమలు చేస్తే వినియోగదారుడిపై భారం పడుతుందని సర్వోన్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేసి తప్పించుకున్నారు. కాగా, ఇటీవలి కాలంలో రైతులకు నష్టాలు పెరిగాయి. వాతావరణ మార్పు ల వల్ల వ్యవసాయ ఆదాయాలు 15 నుంచి 20 శాతం వరకు పడిపోయి నట్లు 2023-24 ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. ఫలితంగా, 2020లో ప్రతి మూడు రైతు కుటుంబాల్లో ఒకటి అప్పుల ఊబిలో కూరుకుపోగా, ప్రతి రుణగ్రస్థ రైతుకుంటుంబం తలసరిన రూ.1.03 లక్షల అప్పు మోస్తున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రైతులు అప్పుల పాలు కావడానికి ప్రధాన కారణాల్లో 1) పంట నష్టాలు కలిగినప్పుడు పంటల బీమా పథకం అమలు కాకపోవడం 2) భూగర్భ జలాలపై ఆధారపడిన రైతులు లక్షల రూపాయల ఖర్చుతో బోర్లు వేసినప్పటికీ వాటిల్లో నీళ్లు పడకపోవడం 3) కనీస మద్దతు ధర లభించకపోవడం.. వంటివి ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా పథకాలను అందుబాటులోకి తెచ్చినప్పటికీ.. ప్రీమియం రైతులే చెల్లించాల్సి రావడంతో అధిక శాతం మంది ఆ పథకాల్లో చేరడం లేదు. ఆర్థిక సర్వే ప్రకారం గత ఐదేళ్లుగా దేశ వ్యవసాయాభివృద్ధి సగటు రేటు 3.5 శాతం. ఆహార ధాన్యాల ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగింది. కానీ, రైతులకు మాత్రం ఒరిగింది శూన్యం. కారణం.. అధిక ఉత్పత్తి ఉన్నప్పుడు ధరల పతనం జరిగి రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. పంట అధికంగా పండినపుడు ఎగుమతులు చేసుకొనే వెసులుబాటు సామాన్య రైతులకు లేదు. మరో పక్క విదేశాల నుంచి పప్పుధాన్యాలతోపాటు పండ్లు, కూరగాయలు దిగుమతి కావడంతో.. దేశీయ రైతాంగం ఆ పోటీని తట్టుకోలేకపోతున్నారు.

వ్యవసాయం గిట్టుబాటుకాక అప్పుల భారం పెరిగి రైతులు పెద్ద సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నేషనల్ క్రైమ్బ్యూరో ఆఫ్ రికార్డ్స్ ప్రకారం గత 15 ఏళ్లల్లో దేశవ్యాప్తంగా లక్షన్నర మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రికార్డులకు ఎక్కని ఆత్మహత్యలు ఇంకా చాలా ఉన్నాయి. నష్టపరిహారం ఇవ్వాల్సి వస్తుందనే కారణంగా పలు రాష్ట్రాలు రైతుల ఆత్మహత్యలను వ్యవసాయేతర కారణాలతో చేసుకున్న ఆత్మహత్యలుగా చిత్రీకరిస్తున్నాయి. మొత్తంగా చూస్తే.. దేశవ్యాప్తంగా వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోతోందన్న చేదువాస్తవం అవగతమవుతున్నది.

### పరిష్కార మార్గాలు

నిజానికి, వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తుల్లో నేటికీ భారతదేశం అగ్రస్థానం ఉంది. కానీ, హెక్టారుకు వచ్చే సగటు ఉత్పత్తి, ఉత్పాదకతలో మాత్రం అట్టడుగు స్థానంలో ఉంది. మొక్కజొన్న, వరి, గోధుమ, సోయా తదితర పంటల ఉత్పాదకలో భారత్ వృద్ధి నత్తనడకన ఉండగా బ్రెజిల్ లాంటి దేశాలు సైతం ఉత్పాదకతలో శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. దేశ ఆహార భద్రతకు కీలకమైన వ్యవసాయ రంగాన్ని సమూలంగా మార్పు చేసే అవకాశం గతంలో కంటే ఇప్పుడు ఎక్కువగా ఉంది. గతంలో కంటే మెరుగైన వాతావరణ అంచనాలను వేసే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. అధిగ దిగుబడి ఇచ్చే వంగడాలను, విత్తనాలను వృద్ధి చేసుకోగలిగిన టెక్నాలజీ వచ్చింది. అభివృద్ధి చెందిన దేశాలలో వ్యవసాయరంగంలో నిరంతర పరిశోధనలు జరుగుతున్నాయి. నూతన ఆవిష్కరణలకు, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగానికి పెద్దపీట వేస్తున్నారు. వ్యవసాయ పరిశోధనలకు చేసే వ్యయాన్ని ఆయా దేశాలు పెట్టుబడిగానే పరిగణిస్తున్నాయి. వ్యవసాయరంగంలో సైతం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగాన్ని అభివృద్ధి చెందిన దేశాలు వేగవంతం చేశాయి. ఇటీవల అత్యధిక శాతం ప్రజలు చిరుధాన్యాలవైపు మొగ్గు చూపుతున్నందు వల్ల పంట మార్పిడిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

లి మన దేశ రైతాంగానికి అనుకూలమైన విధానాలతో వ్యవసాయరంగంలో పెద్ద ఎత్తున సంస్కరణలు చేపట్టాలి. వ్యవసాయాన్ని ప్రాధాన్యతారంగంగా ప్రభుత్వాలు పరిగణించాలి. దేశంలోని అన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో పెద్దఎత్తున పరిశోధనలు జరపాలి. వాటి ఫలితాలను రైతాంగానికి అందించాలి. వ్యవసాయ ఎగుమతులను ప్రోత్సహించాలి. గిరిజనులు సాగు చేసే సుగంధ ద్రవ్యాలు, కాఫీ, టీ మొదలైన పంటలకు ప్రోత్సాహకాలు కల్పించి దళారీ వ్యవస్థ లేకుండా వారికే లాభం చేకూరే విధంగా చర్య చేపట్టాలి. రైతులకు అధిక ఆదాయాన్ని అందించే వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, ఉద్యానవనం పంటలు, మత్స్య ఉత్పత్తులకు ప్రోత్సాహం కల్పించాలి. రైతాంగ కుటుంబాల విద్య, ఆరోగ్యంపై దృష్టి పెట్టడం కోసం గ్రామాలలో మౌలిక సదుపాయాలను విస్తరించాలి. రైతాంగ కుటుంబాల పిల్లలకుబీ చేతివృత్తులపై ఆధారపడిన కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు తగిన పాఠశాలలు ఏర్పాటు చేయాలి. రైతు కుటుంబాల ఆరోగ్య సంరక్షణకు ఆసుపత్రుల్ని ఏర్పాటు చేయాలి. విద్య, ఆరోగ్యం, ఉపాధి అందుబాటులో ఉంటే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు ఆగిపోతాయి. ఇవేకాకుండా, వృద్ధులైన పేద రైతులకు, రైతుకూలీలకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలి. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితేనే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. వ్యవసాయ రంగాన్ని మెరుగు పర్చడానికి నిరంతర కార్యాచరణ అవసరం.

# ప్రధాని మోడీ రిటైర్ అవుతారా



తేజస్వి
హైదరాబాద్

- గ్రత దేళ్ళుగా తన శక్తివంతమైన నాయకత్వంతో దేశం ప్రభావితం
- దేశ భద్రత, విదేశాంగ విధానాలు, తనదైన ముద్ర
- సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లోనూ బలంగా కనిపించిన పాదచాపలు
- 75 ఏళ్ళ తర్వాత ఎవరూ ఏ పదవిలో కొనసాగకూడదనే పార్టీ నిబంధనలు
- మోడీ తప్పుకుంటే బీజేపీ కొత్త నాయకత్వం ఎవరికి అందనుదో?

భారత రాజకీయ రంగస్థలాన్ని గత పదేళ్ళుగా తన శక్తివంతమైన నాయకత్వంతో ప్రభావితం చేసిన వ్యక్తి నరేంద్ర మోదీ. ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని సంపాదించింది. 2014లో కాంగ్రెస్ను ఓడించి స్పష్టమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చిన మోదీ, 2019లో మరింత బలంగా తిరిగి ఎన్నికవడం ద్వారా తన ప్రజాదరణను నిరూపించుకున్నారు. ఇక మూడవసారి అధికారంలోకి రావడం మాత్రం ఆయనకి ఒక బ్రాండ్ ఏర్పడేలా చేసింది. దేశంలో రాజకీయంగా స్థిరత తీసుకురావడమే కాదు, అభివృద్ధికి నూతన దిశనిచ్చే చర్యలు చేపట్టడంలోనూ ఆయన ముందు నిలిచారు. అంతేకాదు, దేశ భద్రత, విదేశాంగ విధానాలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లోనూ ఆయన పాదచాపలు బలంగా కనిపించాయి. మోదీ రాజకీయ జీవితమే కాదు, ఆయన వ్యక్తిత్వం, నాయకత్వ శైలి, అన్ని అంశాలలోనూ ఆయనకొక ప్రత్యేక ముద్ర ఉంది. .ఇలాంటి సమయంలో ఒక కీలకమైన విషయంపై చర్చ ప్రారంభమైంది. అదేంటంటే మోదీ వయస్సు 75 సంవత్సరాలు చేరనుండటంతో, ఆర్ఎస్ఎస్కు అనుగుణంగా ఉండే బీజేపీ నిబంధన ప్రకారం ఆయన పదవిలో కొనసాగుతారా లేదా అన్నది. ఆర్ఎస్ఎస్ రహస్య నియమావళిలో 75 ఏళ్ళ తర్వాత పదవిలో కొనసాగకూడదనే సూత్రాన్ని అనేక సందర్భాల్లో స్వయంగా మోదీ కూడా ప్రస్తావించిన నేపథ్యంలో, ఇప్పుడు అదే ప్రశ్న ఆయనకు వర్తించబోతుందా అనే ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో పెరుగుతోంది. మోదీ పదవి నుంచి తప్పుకుంటే బీజేపీ కొత్త నాయకత్వం ఎవరికి అప్పగిస్తుంది? తదుపరి ప్రధాని ఎవరు? అన్న ప్రశ్నలు పెద్ద ఎజెండాగా మారాయి. ఇప్పటికే బీజేపీ వర్గాల్లో నాలుగు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి %-% అమిత్ షా, నితిన్ గడ్కరీ, యోగి ఆదిత్యనాథ్, రాజ్నాథ్ సింగ్. వీరిలో ఎవరు ప్రధాని పదవికి అర్హులు? ఎవరి అనుభవం బలంగా ఉంది? ఎవరి చరిష్మా బలంగా ప్రజల్లో నాటుకుపోయింది? అన్నది గంభీరంగా విశ్లేషించాల్సిన అంశం. మోదీ స్థానాన్ని భర్తీ చేయగల నాయకుడు బీజేపీలో ఉన్నాడా అనే ప్రశ్న ఇప్పుడు తీవ్రంగా రాజకీయ పరిశీలకులను ఆలోచనలో పడేస్తుంది.

ఆర్ఎస్ఎస్ అంటే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. ఇది స్వతంత్ర భారత రాజకీయ చరిత్రలో అత్యంత ప్రభావశీలమైన సాంస్కృతిక సంస్థ. బహిరంగ రాజకీయాల్లో ప్రత్యక్షంగా పాల్గొనని ఈ సంస్థ, బీజేపీ వంటి అనుబంధ సంస్థల ద్వారా దేశ రాజకీయ ధోరణిని ప్రభావితం చేస్తూ వస్తోంది. ఈ సంఘం కొన్ని లోతైన నియమాలు, ఆచారాలను పాటిస్తుంది. వాటిలో ఒకటి "75 ఏళ్ల వయస్సు తర్వాత పదవులను వీడాలి" అన్న సూత్రం. ఇది అధికారికంగా ఎక్కడా లిఖిత రూపంలో లేకపోయినా, సంఘ్కు అంకితంగా పనిచేసే వారందరూ దీనిని పాటించవలసిన నైతిక బాధ్యతగా భావిస్తారు. ఈ నేపథ్యంలో 2025లో మోదీ 75 ఏళ్ళ వయస్సు చేరుతున్నందున, ఆయన్ను ఈ నియమం వర్తిస్తుందా? పదవిలో కొనసాగుతారా? అనే ప్రశ్నలపై చర్చ మొదలైంది. నిజంగా చెప్పాలంటే, ఆర్ఎస్ఎస్ ఈ నియమాన్ని ఒక మార్గదర్శకతగా మాత్రమే పరిగణిస్తుంది. ప్రతి సందర్భాన్ని వేరుగా పరిశీలిస్తుంది. నాయకుడి పాత్ర, సమయానుగుణత, దేశ రాజకీయ అవసరాలను బట్టి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఇప్పటి వరకు మోదీ స్వయంగా ఈ నియమాన్ని ఇతరులకు వర్తింపజేసిన దృష్ట్యా, ఇప్పుడు అదే నియమం తనకూ వర్తించాలి అనే నైతిక ఒత్తిడి మొదలవుతుంది.

ఇది కేవలం వయస్సుతో మాత్రమే కట్టుబడి ఉండే అంశం కాదు. దేశ రాజకీయ పరిణామాలు, భవిష్యత్ నాయకత్వం సిద్ధంగా ఉందా లేదా అనే ప్రశ్నలు కూడా ఇందులో భాగమే. బీజేపీ ప్రస్తుతం 2024లో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, మోదీ నేతృత్వంలోనే కొనసాగుతోంది. అటువంటి సమయంలో ఆయన పదవి నుంచి తప్పుకుంటే, పార్టీకి స్థిరత కలుగుతుందా? నాయకత్వంలో ఖాళీని భర్తీ చేయగలవారా? అన్నదే పెద్ద ప్రశ్న. అయితే ఆర్ఎస్ఎస్ పటిష్టమైన నైతిక విలువల్ని ప్రాతినిధ్యం వహించేది కాబట్టి, ఈ నిర్ణయం తీసుకునేటప్పుడు సామూహికంగా చర్చ చేసి తుది నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది.

మోదీకి మాత్రమే ఈ నియమం వర్తిస్తుందా అన్న ప్రశ్నను కూడా పరిశీలించాలి. ఎందుకంటే మోదీ పాత్ర స్వతంత్రమైనది కాదు, దేశవ్యాప్తంగా ప్రజలు ఆయన్ను నాయకుడిగా ఒప్పుకున్న తీరును పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే శ్రేష్ఠులు. వారి అభిప్రాయాన్ని రాజ్యాంగానికి విరుద్ధంగా కాకుండా గౌరవించడం ప్రజాస్వామ్యానికి ప్రాణం. ఈ సందర్భంలో ఆర్ఎస్ఎస్ నియమాలకూ ప్రజల నిబద్ధతలకూ మధ్య సమతుల్యతను చూడాలి. ఒకవేళ ప్రజల మెజారిటీ ఇంకా మోదీని నాయకుడిగా కోరుకుంటే, అటువంటి సమయంలో ఆయన పదవిలో కొనసాగడాన్ని తప్పుగా చూడడం అన్యాయమే అవుతుంది. ఇక చరిత్రను చూసినా, వయస్సు పదవికి అడ్డంకి కాదని అనేక ఉదాహరణలు ఉన్నాయి. మనముందు ఉన్న ఉదాహరణగా మోరార్జీ దేశాయ్ను తీసుకోవచ్చు. ఆయన 81 ఏళ్ళ వయస్సులో దేశ ప్రధానమంత్రిగా పనిచేశారు. అంతకన్నా ముందు పి.వి. నర్సింహారావు కూడా వృద్ధాప్యంలో ప్రధానిగా చురుకుగా పనిచేశారు. అంతేకాదు, ప్రపంచ రాజకీయాల్లోనూ అమెరికాలో జో బైడెన్ వంటి నేతలు 80 ఏళ్ళు దాటినా పదవిలో కొనసాగుతున్నారు. అటువంటి నేపథ్యంలో, మోదీ 75 ఏళ్ళు దాటినా పదవిలో ఉండటం విశేషం కాదు. అది రాజకీయ అవసరం, నాయకత్వ ఖాళీ, అంతర్జాతీయ స్థాయిలో మోదీకి ఉన్న ప్రాధాన్యత నేపథ్యంలో సమర్థించదగినదే అవుతుంది.

అయితే ఇది ఒకటే కోణం. రెండవ కోణం ఏమిటంటే , బీజేపీ కొత్త నాయకత్వాన్ని రూపొందించేందుకు సిద్ధంగా ఉందా? తదుపరి తరం నాయకులు సిద్ధమా? అంటే కొంత మేరకు అవును. ప్రస్తుతం పార్టీలో నాలుగు బలమైన నేతలు ఉన్నారు, వారు ప్రధానమంత్రి పదవికి నామినేషన్ రేసులో ఉన్నవారిగా పరిగణించబడుతున్నారు. వారే అమిత్ షా, నితిన్ గడ్కరీ, యోగి ఆదిత్యనాథ్, రాజ్నాథ్ సింగ్.

అమిత్ షా పేరు వింటేనే మోదీ నాయకత్వ శైలి, బీజేపీ ఎన్నికల యంత్రాంగం, హిందుత్వ రాజకీయం గుర్తుకువస్తాయి. ఆయన మోదీ అత్యంత నమ్మకస్తుడిగా, సుదీర్ఘకాలంగా మిత్రుడిగా, రాజకీయ శక్తిగా బీజేపీలో అవతరించారు. 2014 తర్వాత జరిగిన ప్రతి ఎన్నికలో ఆయన వ్యూహాలకు ప్రధాన పాత్ర ఉంది. పార్టీను గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో అమిత్ షా పాత్ర అపారమైంది. గుజరాత్లో అసెంబ్లీ ఎన్నికలు, దేశవ్యాప్తంగా లోక్సభ పోరాటాలు, రాష్ట్రాల ఎన్నికల్లో ప్రచార నిర్వహణ వంటి పనుల్లో ఆయన క్రమశిక్షణ, గణాంక ఆధారిత వ్యూహాలతో బీజేపీని విజయం వైపు నడిపారు. హోంశాఖ మంత్రిగా ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలు, ఆర్టికల్ 370 రద్దు, సి ఏ ఏ వంటి చట్టాల్లో ఉన్న పాత్ర ఆయన చురుకుదనం, ధైర్యాన్ని ప్రతిబింబిస్తాయి. మోదీ తరహాలోనే ఆయనకు భవిష్యత్ దృష్టి, ఆర్ఎస్ఎస్తో ముడిపడి ఉండే రాజకీయం పట్ల అంకితభావం ఉంది. అయితే ప్రజల్లో ఆయనకు మోదీ లాంటి చరిష్మా లేదు అన్న విమర్శలు ఉన్నా, బలమైన నేతగా, నాయకత్వ మేధావిగా మాత్రం అనేకమంది భావిస్తున్నారు.

నితిన్ గడ్కరీ పేరు వినగానే అభివృద్ధి, ఫలితాలపై దృష్టి, పునాది మౌలిక సదుపాయాల రూపకల్పన గుర్తుకు వస్తాయి. ఆయన రోడ్ ట్రాన్స్పోర్ట్, హైవే మంత్రిగా పనిచేస్తూ గత 10 ఏళ్లలో భారతదేశ రోడ్ల రూపురేఖను మార్చేశారు. భాజపాలో ఆయన "విషయనిపుణుడైన మితవాద నాయకుడు" అనే గుర్తింపు పొందారు. మహారాష్ట్ర నుంచి వచ్చిన ఈ నేత, ఆర్ఎస్ఎస్ కేడర్ నుంచి వచ్చినప్పటికీ ప్రజాస్వామ్య విధానాలను గౌరవించే నడవడికతో మితవాదులకు, ఇతర పార్టీ నేతలకూ గౌరవార్థమైన నేతగా నిలిచారు. గడ్కరీ స్వచ్ఛత, పనితీరు పట్ల నిబద్ధత, రాజకీయ వ్యూహాలు అర్థమవుతాయన్న విశ్వాసం కలిగిన నేత. ఆయనకు బహుళ పార్టీల మద్దతు పొందే సామర్థ్యం ఉంది. అయితే హిందుత్వ భావజాలం విషయంలో కొంతమంది కఠినవాదులు ఆయనపై అసంతృప్తిగా ఉండొచ్చు. అయినా బీజేపీ బలమైన ప్రగతిశీల ముఖంగా ఆయన ప్రధానమంత్రి అభ్యర్థిగా పరిగణించబడే స్థాయి కలిగి ఉన్నారు.

యోగి ఆదిత్యనాథ్ , ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, రాజకీయ రంగంలో మోదీ తరహాలోనే ప్రజాదరణ కలిగిన అత్యంత శక్తిమంతమైన నేతగా ఎదిగారు. గోరఖ్పూర్ నుంచి వచ్చిన ఈ హిందూ మఠాధిపతి, 2017లో సీఎం పదవి చేపట్టిన తర్వాత పాలనలో గట్టి నిర్ణయాలు తీసుకుంటూ నిలిచారు. క్రైమ్ కంట్రోల్, అకౌంటబిలిటీ, ఇన్వెస్టర్ సమ్మిట్లు, మహిళ భద్రత వంటి అంశాల్లో ఘన విజయాలు సాధించారు. ఆయనకు బీజేపీలో యువతలో గట్టి పట్టుంది. ఉగ్రవాదంపై గట్టి పోరాటం, యూపీలో రామ మందిర నిర్మాణ వేగం వంటి విషయాల్లో హిందుత్వ భావజాలానికి ప్రతిరూపంగా నిలిచారు. అయితే ఆయనను వ్యతిరేకించే వర్గాలు "కఠినవాది", "హిందూ రాజ్యాన్ని ప్రోత్సహించే నేత"గా పేర్కొంటున్నా, ఆయనకు ఉన్న ప్రజాధరణ, నిబద్ధత ప్రధానిగా పరిగణించాల్సిన నేతగా నిలుస్తోంది. ఆయనలో మోదీ తరహా పబ్లిక్ కనెక్ట్ ఉన్నట్లు విశ్లేషకులు అంటున్నారు.

రాజ్నాథ్ సింగ్ %-% బీజేపీలో అత్యంత సీనియర్ నేతలలో ఒకరు. విద్యాశాఖ మంత్రిగా, హోంశాఖ మంత్రిగా, ప్రస్తుతం రక్షణ మంత్రిగా పనిచేసిన అనుభవజ్ఞుడైన వ్యక్తి. ఆయనకు పార్టీ, ఆర్ఎస్ఎస్ ఇద్దరిలోనూ గౌరవం ఉంది. మితవాదులకు ఆయన చాలా దగ్గరి వ్యక్తి. మానవత్వంతో కూడిన హిందుత్వాన్ని మద్దతిచ్చే నేతగా ఆయన పేరు బలంగా వినిపిస్తుంది. భయపెట్టే రాజకీయం కాకుండా శాంతియుత ధోరణిలో రాజకీయాన్ని నడిపే శైలి ఆయన సొంతం. పార్లమెంటులో కూడా ఆయనకు విపక్షాల నుంచి గౌరవం ఉంది. ప్రధాని పదవికి నిశ్శబ్దంగా ఉన్నా, అర్హత, అనుభవం, విశ్లేషణ సామర్థ్యం అన్నింటిలోనూ ఆయన అగ్రస్థానంలో ఉంటారు. ఆయన ప్రధానిగా వస్తే దేశానికి స్థిరత లభిస్తుంది, మితవాద పాలన ఉంటుంది అనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకులలో ఉంది.

ఇప్పటివరకు చెప్పిన విషయాలన్నింటినీ పరిశీలిస్తే, నరేంద్ర మోదీ తర్వాత బీజేపీలో ప్రధానమంత్రి పదవికి పోటీ చేసే నాయకులు నాలుగుగురు ఉన్నా, వారిలో ఎవ్వరూ మోదీ స్థాయి ప్రజాదరణ, చరిష్మా, అంతర్జాతీయ గుర్తింపు లేదు. అమిత్ షా వ్యూహాల్లో బలంగా ఉన్నా, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించలేకపోయారు. నితిన్ గడ్కరీకు అభివృద్ధి పట్ల నిబద్ధత ఉంది కానీ ప్రజల్లో గుర్తింపు తక్కువ. యోగి ఆదిత్యనాథ్కు ఉత్తరప్రదేశ్లో పేరు ఉంది కానీ దేశవ్యాప్తంగా అందరూ అంగీకరిస్తారు అన్న గ్యారంటీ లేదు. రాజ్నాథ్ సింగ్ అనుభవజ్ఞుడు కానీ ప్రజల్లో ప్రభావం తక్కువ.

ఇందువల్ల బీజేపీకి మోదీకి బదులుగా కొత్త ప్రధానిని పెట్టే అవకాశం చాలా తక్కువ. వాస్తవానికి మోదీ పదవిలో ఉండకపోతే పార్టీకి అస్థిరత, నాయకత్వ లోటు కలిగే అవకాశం ఉంది. అంతేకాకుండా ప్రజల్లోనూ నిరాశ కలిగే అవకాశం ఉంది. గతంలో వయసు ఎక్కువ ఉన్నవాళ్లు కూడా ప్రధానిగా కొనసాగిన ఉదాహరణలు ఉన్నాయి. మోదీ వయస్సు 75 దాటినా, ఆరోగ్యంగా ఉన్నారు, మానసికంగా బలంగా ఉన్నారు, ఇంకా దేశానికి అవసరమైన నాయకుడే.

అందుకే, మోదీ పదవిలో ఉండకూడదనే నిర్ణయం తీసుకునే అవకాశం కేవలం 1 శాతం మాత్రమే ఉంది. మిగిలిన 99 శాతం అవకాశాల్లో మోదీయే మరోసారి ప్రధానిగా కొనసాగే అవకాశం ఉంది. ప్రజలు ఆయన నాయకత్వాన్ని ఇంకా కోరుతున్నారు, బీజేపీకి కూడా ఆయన అనివార్యంగా మారారు. అటువంటి పరిస్థితుల్లో బీజేపీ వేరే నాయకుడిని ప్రధానిగా ప్రకటించే అవకాశం చాలా చాలా తక్కువ.ఈ నేపథ్యంలో బిజెపి అధికారానికే ముప్పు వచ్చే ప్రమాదం కూడా ప్రధాని మారితే ఏర్పడే పరిస్థితి కూడా ఉంది. ప్రపంచంలో యుద్ధాలు,అనిశ్చితులు కొనసాగుతున్న తరుణంలో మోది లా వ్యూహాత్మకంగా మెలిగే ప్రధానిగా వీరిలో ఎవరూ ఉండే అవకాశం లేదన్న అభిప్రాయం బలపడి ఉంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# మయన్మార్‌లో మఠంపై దాడి.. 23 మంది మృతి

**గత కొంతకాలంగా కొనసాగుతున్న అంతర్యుద్ధం . సైన్యం,ప్రజాస్వామ్య అనుకూల శక్తుల మధ్య తీవ్ర పోరాటం**

**స్థానిక మఠంలో ఆశ్రయం పొందుతున్న నిరాశ్రయులైన ప్రజలు**

**మయన్మార్:**మయన్మార్ లో అంతర్యుద్ధం కొనసాగుతోంది. గత కొంతకాలంగా మయన్మార్ లో అంతర్యుద్ధం కొనసాగుతోంది. సైన్యం,ప్రజాస్వామ్య అనుకూల శక్తుల మధ్య తీవ్ర పోరాటం జరుగుతోంది. ఈ క్రమంలో నిరాశ్రయులైన సుమారు 200 మంది సామాన్య ప్రజలు స్థానికంగా ఒక మఠంలో ఆశ్రయం పొందుతున్నారు. ఈ మఠంపై శుక్రవారం తెల్లవారుజామున దాడి జరిగింది. దీంతో 23 మంది మరణించారు. మరణించిన వారంతా నిరాశ్రయులైన పౌరులే కావడం గమనార్హం. మయన్మార్‌లోని సాగింగ్ ప్రాంతంలో ఉన్న లింటాలూ గ్రామంలోని ఓ మఠంపై తెల్లవారు జామున ఈ దాడి జరిగింది.ఇవి వైమానిక దాడులుగా తెలుస్తోంది. మయన్మార్ పాలకుల సైనిక జుంటా స్టేట్ అడ్మినిస్ట్రేషన్ కౌన్సిల్ వైమానికి దాడులకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే జుంటా నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. సాగింగ్ డిస్ట్రిక్ట్ పీపుల్స్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ ఫ్లాయింగ్ బ్వా , స్థానిక నివాసితుల కథనం ప్రకారం..మయన్మార్ పాలకుల సైనిక జుంటా స్టేట్ అడ్మినిస్ట్రేషన్ కౌన్సిల్ వైమానికి దాడులకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో 23 మంది మృతిచెందారు. ఇందులో నలుగురు పిల్లలు కూడా ఉన్నారు. ఇంకా చాలా మంది గాయపడినట్లు స్థానికులు చెబుతున్నారు. మయన్మార్ అవిర్భావం నుంచి ఏదో ఒక సమస్యను ఎదుర్కొంటూనే ఉంది. 2012లో నోబెల్ బహుమతి గ్రహీత ఆంగ్ సాన్ సూకీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. అయితే ఎన్నికైన ప్రభుత్వాన్ని కూలదోసి సైన్యం అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటి నుంచి మయన్మార్ లో తీవ్ర అంతర్యుద్ధంలో కొనసాగుతోంది. సైనిక పాలనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు, ఆ తర్వాత సాయుధ తిరుగుబాటు దేశాన్ని అల్లకల్లోలం చేశాయి. వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘర్షణలో పౌరులే ఎక్కువగా నష్టపోతున్నారు.



# నేడు భారీ రోజ్‌గార్ మేళా

**ప్రభుత్వ విభాగాలు - వివిధ సంస్థలలో కొత్తగా నియమితులైన యువతకు ప్రధాని అభినందనలు**

**51,000 కి పైగా నియామక లేఖలను పంపిణీ చేయనున్నా ప్రధానమంత్రి మోడీ - వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా పంపిణీకి ఏర్పాట్లు**

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 12న ఉదయం 11:00 గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా వివిధ ప్రభుత్వ విభాగాలు మరియు సంస్థలలో కొత్తగా నియమితులైన యువతకు 51,000 కి పైగా నియామక లేఖలను పంపిణీ చేస్తారు.

ఈ సందర్భంగా నియామకం పొందిన వారిని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తారు. ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలనే ప్రధానమంత్రి నిబద్ధతను నెరవేర్చే దిశగా రోజ్‌గార్ మేళా ఒక అడుగు.

యువతకు వారి సాధికారత మరియు దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కోసం అర్థవంతమైన అవకాశాలను అందించడంలో రోజ్‌గార్ మేళా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న రోజ్‌గార్ మేళాల ద్వారా ఇప్పటివరకు 10 లక్షలకు పైగా నియామక లేఖలు జారీ చేయబడ్డాయి.

దేశవ్యాప్తంగా 47 ప్రదేశాలలో 16వ రోజ్‌గార్ మేళా జరగనుంది. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలలో నియామకాలు జరుగుతున్నాయి.

దేశవ్యాప్తంగా ఎంపికైన కొత్త ఉద్యోగులు రైల్వే మంత్రిత్వ శాఖ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, పోస్టల్ శాఖ, ఆరోగ్య 00కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం, కార్మిక - ఉపాధి మంత్రిత్వ శాఖతో పాటు ఇతర విభాగాలు మరియు మంత్రిత్వ శాఖలలో చేరనున్నారు.



# సీఎం సిద్దూను అవమానించిన కాంగ్రెస్

**రాహుల్ గాంధీ పై భాజపా విమర్శలు**



**న్యూఢిల్లీ :** కర్ణాటకలో అధికార మార్పుపై వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ని కలవడానికి దిల్లీ వెళ్లగా ఆయనకు అపాయింట్‌మెంట్ లభించలేదు. దీంతో రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. సొంత పార్టీ సీనియర్ నేత, ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన సిద్ధరామయ్య దేశ రాజధానికి వస్తే.. రాహుల్ ఆయనకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా అవమానించి పంపించేశారని భాజపా నేత అమిత్ మాలవీయ అన్నారు.కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులను గాంధీ కుటుంబం అవమానించడం ఇదే మొదటిసారి కాదని మాలవీయ పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ సీనియర్ నేత వీరేంద్ర పాటిల్ ను ఆ పార్టీ ఇదే విధంగా అవమానించిందన్నారు. ఆయనను అప్పట్లో రాజీవ్ గాంధీ .. అప్రజాస్వామికంగా సీఎం పదవి నుంచి తొలగించారని గుర్తు చేశారు. అందువల్లే నాడు కర్ణాటకలో కాంగ్రెస్ బలహీనపడిందన్నారు. ఇప్పుడు సిద్ధరామయ్యపై కుట్ర పన్ని డీకే శివకుమార్ సీఎం పీఠాన్ని లాక్కోవాలని చూస్తున్నా.. రాహుల్ మాత్రం ఈ విషయంపై ఆయనతో చర్చలు జరపడానికి అవకాశం ఇవ్వకుండా అవమానించారని అన్నారు. కర్ణాటకలో సీఎం పీఠం మార్పుపై గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్యకు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం విమర్శలకు దారి తీసింది. అయితే ఇటీవల కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో భేటీ కావడం గమనార్హం.

# అమెరికా స్వయంకృతాపరాధం

**ప్రస్తుతం డాలర్‌కు ప్రత్యామ్నాయ పరిస్థితి -గ్లోబల్ ట్రేడ్ రీసెర్చి ఇనీషియేటీవ్ సంస్థ**



**వాషింగ్టన్ :** ప్రత్యర్థి దేశాలను బెదిరించేందుకు అమెరికా చేపట్టే ఆర్థిక చర్యలే.. వాటిని డాలర్ ప్రత్యామ్నాయం వైపు నెడుతున్నట్లు గ్లోబల్ ట్రేడ్ రీసెర్చి ఇనీషియేటీవ్ సంస్థ అభిప్రాయపడింది. ముఖ్యంగా అంతర్జాతీయ పేమెంట్స్ వ్యవస్థ స్విఫ్ట్‌ను ఉపయోగించకుండా నిషేధానికి గురైన రష్యా, ఇరాన్, వెనుజువెలా వంటి దేశాలు డాలర్లలో చెల్లింపుల స్వీకరణను నిలిపేసేలా చేసిందని వెల్లడించింది. దీంతో భారత్, చైనా వంటి దేశాలు వాటి కరెన్సీల్లోనే ట్రేడింగ్ చేస్తున్నాయని పేర్కొంది.

డాలరేతర కరెన్సీల్లో ట్రేడింగ్ చేస్తున్నందుకు బ్రిక్స్ దేశాలపై 10 శాతం పన్నును ట్రంప్ ప్రతిపాదించారు. వాషింగ్టన్ ఒంటెద్దు పోకడల వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్న విషయాన్ని గుర్తించడం లేదని జీటీఆర్‌ఐ శుక్రవారం వెల్లడించింది.

“వివిధ దేశాలు డాలర్ నుంచి దూరంగా జరగడం తిరుగుబాటు కాదు. వారికి మిగిలింది అదొక్కటే మార్గం. రష్యా-చైనాల మధ్య 90శాతం వాణిజ్యం రూబుల్ లేదా యువాన్‌లలో జరుగుతోంది. భారత్ రూపాయలు, దిర్హామ్‌ల్లో రష్యా చమురు కొనుగోలు చేసినందుకు గాను చెల్లింపులు చేస్తోంది. చివరికి పెట్రో డాలర్ ఒప్పందం చేసుకొన్న సౌదీఅరేబియా కూడా డాలరేతర చమురు వ్యాపారానికి తెర తీసింది. అమెరికా ఆంక్షలే ఆయా దేశాలను తొలుత డాలర్ ప్రత్యామ్నాయాలు వెతికేటట్లు చేస్తోంది. ఇక బ్రిక్స్ దేశాలపై 10శాతం పన్ను.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే 500శాతం టారిఫ్‌లు అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను మరింత జటిలం చేస్తున్నాయి” అని జీటీఆర్‌ఐ అజయ్ శ్రీవాస్తవ అభిప్రాయపడ్డారు.

ప్రపంచవ్యాప్తంగా 200 దేశాల్లోని 11,000 బ్యాంక్‌లను స్విఫ్ట్ వ్యవస్థ అనుసంధానిస్తుందని శ్రీవాస్తవ వెల్లడించారు. ఇది తటస్థ వేదికగా చెబుతారు. కానీ, అమెరికా ఒత్తిడి కారణంగా ఇరాన్, వెనుజువెలా, రష్యాలకు స్విఫ్ట్ సేవలను నిలిపివేశారన్నారు. దీంతో ఈ దేశాల నుంచి చమురు, గ్యాస్ కొనేవారు.. డాలర్‌కు ప్రత్యామ్నాయాలను ఎంచుకొని చెల్లింపులు చేస్తున్నారని చెప్పారు. ఇవి ఆయా దేశాల డాలర్ వ్యతిరేక విధానాలు కాదని.. రక్షణాత్మక వ్యవస్థలని చెప్పారు. వీటిని ప్రేరేపించేవి అమెరికా ఆంక్షలే అని వెల్లడించారు.డాలర్ల కొరత ఉన్న దేశాలతో ట్రేడ్ సెటిల్మెంట్లు రూపాయల్లో చేసుకొనేందుకు 2022లో ఆర్‌బీఐ అనుమతించింది. ఈక్రమంలో రష్యా బ్యాంకులు చమురు చెల్లింపుల సెటిల్మెంట్లు కూడా రూపీ అకౌంట్స్‌ను తెరిచాయి. మరోవైపు బ్రిక్స్‌కు కామన్ కరెన్సీని తీసుకురావాలన్న ప్రతిపాదనను భారత్, చైనాలు తిరస్కరించాయి. స్థానిక కరెన్సీల్లో ట్రేడింగ్ చేసుకొంటే.. డబుల్ డాలర్ కన్వెర్షన్లను తప్పించుకోవచ్చు.. అప్పుడు కనీసం 4శాతం వరకు అయ్యే ఖర్చు ఆదా అవుతుందని జీటీఆర్‌ఐ నివేదికలో అభిప్రాయపడింది. ఈవిషయాన్ని ఆయా దేశాలు గ్రహించేకొద్దీ స్థానిక కరెన్సీల్లోనే ట్రేడింగ్ జరుగుతుందని వెల్లడించింది.

# లూజ్ ఫాస్టాగ్ లపై కేంద్రం నిషేధం




**న్యూఢిల్లీ :** నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ‘లూజ్ ఫాస్టాగ్’ లను నిషేధించనుంది. లూజ్ ఫాస్టాగ్ ల సమాచారాన్ని టోల్ గేట్ కలెక్టివ్ ఏజెంట్లు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కి రిపోర్ట్ చేయాలని సూచించింది. జనరల్ గా వాహనదారులు తమ ఫాస్టాగ్ ను వెహికిల్ విండ్ షీల్డ్ పై అతికిస్తారు. అపుడు టోల్ గేట్ వద్ద స్కానర్లు వాటిని ఈజీగా స్కాన్ చేసే అవకాశం ఉంటుంది. అయితే కొంతమంది వాహనదారులు మాత్రం ఫాస్టాగ్ లను టోల్ గేట్ వచ్చినపుడు పర్సునుంచి తీసి చూపిస్తున్నారు. దీనినే లూజ్ ఫాస్టాగ్ అంటారు. దీనివల్ల టోల్ ప్లాజాల వద్ద రద్దీ పెరుగుతోంది. దీనిని కట్టడి చేసేందుకు జాతీయ రహదారుల సంస్థ అలాంటి లూజ్ ఫాస్టాగ్ లపై చర్యలకు దిగుతోంది. ఇకపై అలాంటి ఫాస్టాగ్ లను బ్లాక్ లిస్టులోకి చేర్చనుంది. ఇందుకోసం ప్రత్యేక ఈమెయిల్ ఐడీని టోల్ ప్లాజా నిర్వాహకులకు అందజేసింది.

# భారతీయ విద్యార్థులకు మళ్లీ ట్రంప్ షాక్



న్యూఢిల్లీ : అమెరికా వెళ్లాలనుకునే వారికి ట్రంప్ సర్కార్ గట్టి షాక్ ఇచ్చింది. ట్రంప్ సర్కార్ కొత్తగా ప్రవేశపెట్టిన వన్ బిగ్ బ్యూటిపుల్ బిల్ యాక్ట్ కింద నాన్ ఇమిగ్రేషన్ వీసాల ఫీజును పెంచింది. ఈ ఫీజును రూ. 26 వేలకు పెంచింది. ఇది వచ్చే ఏడాది అంటే.. 2026 నుంచి అమల్లోకి రానుంది. యూఎస్ వెళ్లాలనుకునే భారతీయులు సైతం ఈ ఫీజు చెల్లించాల్సి ఉంది. అంటే.. యూఎస్‌లో పర్యటన, ఉన్నత విద్య, ఉద్యోగం కోసం వెళ్లే వారు ఈ ఫీజు తప్పక చెల్లించాల్సి ఉంటుంది.అయితే పర్యాటన కోసం వెళ్లే వీసా ఫీజును రూ. 16 వేల నుంచి రూ. 40 వేలకు పెంచింది. యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజ్ కింద 250 అమెరికన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. అంటే రూ. 21,400 చెల్లించాలి. అయితే వీటిని వెనక్కి ఇవ్వరు. దీనికి సర్ ఛార్జ్ సైతం అదనంగా వసూల్ చేస్తారు. వీసా జారీ సమయంలో ఈ మొత్తాన్ని తప్పక చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి ఏటా ద్రవ్యోల్బణం ఆధారంగా ఈ ఫీజు ధరల్లో హెచ్చు తగ్గులు ఉండనున్నాయి.

**ఈ ఫీజులు ఎవరి చెల్లించాలంటే..?**

బీ 1, బీ 2 అంటే.. పర్యాటకం, వ్యాపార వీసాలు.. ఎఫ్, ఎమ్ అంటే.. స్టూడెంట్ వీసాలు.. హెచ్ 1 బీ అంటే వర్క్ వీసాలు.. జె అంటే విజిటర్ వీసాలకు తప్పకుండా ఈ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇక డిప్లమాటిక్ వీసా కలిగిన వారికి అంటే.. ఏ, జీ వీసా కలిగి వారికి ఈ ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చింది. దీంతో విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పర్యటకులు, వ్యాపారం కోసం ప్రయాణాలు చేసే వారిపై ఈ ఫీజుల ప్రభావం పడనుంది.

# భారత్‌కు నష్టం కలిగిందనే ఒక్క ఆధారం చూపండి

**అజిత్ దోభాల్ సవాల్**

న్యూఢిల్లీ : ‘ఆపరేషన్ సిందూర్’ సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని ఓ కార్యక్రమానికి హాజరైన దోభాల్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు.

ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు.

సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను దోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు.

పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు.

రష్యా చమురును డిస్కౌంట్‌లో భారత్ కొనకపోయి ఉంటే..: కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు.

భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని దోభాల్ పేర్కొన్నారు.

ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయన్నారు.

పాకిస్థాన్ సైన్యం దిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.



# 22 మంది మావోయిస్టులు లొంగుబాటు




**రాయ్‌పూర్:** చత్తీస్‌గఢ్ లోని నారాయణపూర్ జిల్లాలో 22 మంది మావోయిస్టులు శుక్రవారంనాడు లొంగిపోయారు. అబూజ్‌మడ్ ప్రాంతల్లో చురుకుగా ఉన్న వీరంతా నారాయణపూర్ ఎస్పీ రాబిన్‌సన్ గిరియా, సీనియర్ పోలీసు అధికారుల సమక్షంలో లొంగిపోయారు. వీరిలో 14 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నారు. వీరిలో ఒక జంట కూడా ఉంది. కుతుల్, ఆమ్‌దయీ ఏరియా కమిటీలకు చెందిన ఈ సభ్యులు బస్తర్ ప్రాంతంలోని అటవీ జోన్లలో చిరకాలంగా తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ.37 లక్షల రివార్డు ఉంది.

**స్వాగతించిన సీఎం :**హింసను వీడి ప్రగతి మర్గాన్ని ఎంచుకుంటూ మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో పేర్కొన్నారు. లొంగిపోయిన 22 మంది నక్సలైట్లపై రూ.37.5 లక్షల రివార్డు ఉందని చెప్పారు. వీరిలో రూ.50,000 నుంచి రూ.8 లక్షల వరకూ రివార్డు ఉన్న వారున్నారని చెప్పారు. వీరంతా ఇప్పుడు మిలిటెన్సీకి దూరంగా జనజీవన స్రవంతిలోకి వచ్చారని హర్షం వ్యక్తం చేశారు. ఇంతవరకూ 1,476 మంది మావోయిస్టులు ప్రభుత్వానికి లొంగిపోయారని, 2025లో తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పునరావాస విధానం, సంక్షేమ చర్యలతో గిరిజనుల్లో విశ్వాసాన్ని చూరగొన్నామని చెప్పారు. ప్రజలకు సాధికారత కల్పించి అభివృద్ధికి బాటలు వేయడం ద్వారా వీరంతా తిరిగి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని చెప్పారు. శాంతి పథాన్ని ఎన్నుకున్న వారి జీవితాలను బాగుచేసేందుకు తమ ప్రభుత్వ కట్టుబడి ఉందన్నారు. 2026 మార్చి 31 కల్లా నక్సలిజాన్ని నిర్మూలించేందుకు తామంతా దృఢ సంకల్పంతో ఉన్నట్టు చెప్పారు.

# బిహార్ ఎన్నికలకు బీజేపీ కుట్ర..

**రాహుల్ గాంధీ సంచలన ఆరోపణ**



**న్యూఢిల్లీ :** మహారాష్ట్ర తరహాలోనే ఇప్పుడు బిహార్ ఎన్నికలనూ హైజాక్ చేసేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. దీని కోసం ఎన్నికల సంఘం కొత్త కుట్రను ప్రారంభించిందని విమర్శించారు. ఒడిశాలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ ప్రసంగించారు. ‘లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య మహారాష్ట్రలో కోటి మంది కొత్త ఓటర్లు చేరారు. ఈ ఓటర్లు ఎవరో, వారు ఎక్కడి నుంచి వచ్చారో ఎవరికీ తెలియదు? ఓటర్ల జాబితాలు, పోలింగ్ వీడియోగ్రఫీని అందించాలని ఎన్నికల సంఘాన్ని చాలాసార్లు అడిగాం. కానీ వారు దానికి సమాధానం చెప్పలేదు. బిహార్‌లోనూ ఇదే తరహా పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉంది’ అని వ్యాఖ్యానించారు.

బిహార్‌లో అవతకవకలకు పాల్పడేందుకు ఎన్నికల సంఘాన్ని బీజేపీ ఉపయోగంచుకుంటుందని ఆరోపించారు. ఒడిశా ప్రభుత్వంపైనా రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. ఒడిశా గవర్నమెంట్ పేదల డబ్బును దొంగిలిస్తోందని మండిపడ్డారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కోసం ప్రధాని మోడీ ప్రజల నుంచి, ప్రభుత్వాల నుండి సేకరించిన వేల కోట్ల రూపాయలను మూడు నుంచి నాలుగు పెద్ద కంపెనీలకు ధారాదత్తం చేశారని ఫైర్ అయ్యారు.

# 15న ఇండియాలో టెస్లా షోరూం ప్రారంభం

**ముంబయిలో తొలి షోరూం ఆరంభించనున్న టెస్లా**




**ముంబై:** ఇండియన్ మార్కెట్‌లోకి అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా రాక డేట్ ఫిక్స్ అయ్యింది. భారత్‌లో తమ కార్ల విక్రయాలు ప్రారంభించడానికి మస్క్ టెస్లా కంపెనీ జులై 15న ముంబయిలో తొలి షోరూం ప్రారంభించనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముంబయిలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో టెస్లా షోరూంను ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇప్పటికే 5 వై మోడల్ కార్లు ముంబయికి చేరుకున్నాయట. చైనాలోని షాంఘై నుంచి వాటిని తీసుకొచ్చినట్లు సమాచారం. అనంతరం దిల్లీలోనూ మరో షోరూం ఏర్పాటుచేయడానికి మస్క్ ప్లాన్‌లో ఉన్నాడు.

టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించేందుకు 2021 నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందుకోసం ఈవీలపై దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించాలని మస్క్ కంపెనీ డిమాండ్ చేసింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని షరతులు విధించింది. దేశీయంగా తయారీ ప్రారంభించడంతో పాటు ప్రాంతీయంగానే విడిభాగాలు కొనుగోలు చేయాలని కేంద్రం షరతు పెట్టింది. ఇందుకు మస్క్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో టెస్లా ఎంట్రీ ఆలస్యమవుతూ వచ్చింది. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు మస్క్ ఆయనతో భేటీ అయ్యారు. దీంతో ఈ బిజినెస్ డీల్ కుదిరింది. ఈ విషయంలో ఎలన్ మస్క్ ట్రంప్‌తో విభేధించాడు.

# ఢిల్లీలో మరోసారి భూప్రకంపనలు



**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ )లో మరోసారి భూకంపం సంభవించింది. శుక్రవారం ఎన్సీఆర్ పరిధిలో భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.7గా నమోదైంది. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కాగా, గురువారం కూడా ఎన్ సీఆర్ ప్రాంతాల్లో భూమి కంపించిన విషయం తెలిసిందే. గురువారం ఉదయం 9.04కు నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్, హర్యానాతోపాటు పరిసర ప్రాంతాల్లో భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 4.4గా నమోదైంది. దీంతో అప్రమత్తమైన అధికారులు.. హర్యానాలోని జజ్జర్‌కు ఈశాన్య దిశగా 4కిలోమీటర్ల దూరంలో, భూమి నుంచి 10కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్టు గుర్తించారు. మరోవైపు ఈ రెండు భూకంపాల వల్ల ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకపోవడం భారీ ఉపశమనం. భూకంప సమయాల్లో ప్రజలు ఆందోళనకు గురికావొద్దని, ఇలాంటి సమయాల్లో లిఫ్ట్‌కు బదులుగా మెట్లను ఉపయోగించాలని సూచించింది.

NTR TRUST

# ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖలో తలసేమియా రన్

## త్వరలో తలసేమియా కేర్ సెంటర్ ఏర్పాటు : ట్రస్ట్ సీఈవో ప్రకటన

విశాఖపట్నం : తలసేమియా వ్యాధిపై అవగాహనతో పాటు వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచేందుకు విశాఖపట్నంలో రన్ నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ వెల్లడించింది. జులై 19వ తేదీన విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె విభాగాల్లో ఈ రన్ నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి రాజేంద్ర కుమార్ వెల్లడించారు. శుక్రవారం విశాఖపట్నంలో రాజేంద్రకుమార్ విలేకర్లతో మాట్లాడుతూ.. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుకు వెళు_ందన్నారు.ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అందులోభాగంగానే తలసేమియాపై అవగాహన కల్పించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖ వేదికగా ఈ రన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. తలసేమియాపై ఉద్యమం చేయాలని ఎన్టీఆర్ ట్రస్టు నడుం బిగించిందన్నారు. ఈ తలసేమియా రన్లో ప్రముఖ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి కరణం మల్లేశ్వరి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఈ రన్ అనంతరం ప్రముఖ గాయని సమీరా భరద్వాజ్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.
త్వరలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో తలసేమియా కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్ ఎస్ తమన్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. దీని ద్వారా వచ్చిన నిధులను సైతం తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ వినియోగించిన సంగతి తెలిసిందే.

# ఆదాయార్జన శాఖల్ని యూజర్ ఫ్రెండ్లీగా మార్చండి

● సొంత ఆదాయాలు పెరగాలి...కేంద్ర నిధులు తేవాలి ● రూ.180 కోట్ల విలువైన నరేగా పనులు రీ-ఓపెన్ చేయించాం ● సంస్కరణల తో..ఫలితాలు వస్తున్నాయి ● శాఖాధికారులుగా కాదు..లీడర్లుగా వ్యవహరించండి ● ఆదాయార్జన శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: సంస్కరణల అమలు ద్వారా రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సంక్షేమం అందిస్తూ..అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ..ఆదాయార్జన శాఖల ద్వారా మరింత రెవెన్యూ పెరగాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆదాయార్జన శాఖలపై సీఎం సమీక్ష నిర్వహించారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పంచాయతీరాజ్, అటవీ శాఖలపై చంద్రబాబు సమీక్షించారు. ఆయా శాఖల్లో ఆదాయార్జనకు సంబంధించి పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయ సముపార్జన అనేది ఎంత వరకు చేయగలిగామనే అంశంపై వివిధ శాఖల ఉన్నతాధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "రాష్ట్రంలోని ఆదాయార్జన శాఖలు సొంతంగా ఆదాయాలు పెంచుకోవడం పైనా దృష్టి సారించాలి. ఆదాయ సముపార్జనలో ఉన్న లీకేజీలను గుర్తించి.. వాటిని నివారిస్తూ.. రాష్ట్రానికి ఆదాయం పెంచేలా చూడాలి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆదాయాలను ఎలా ఆర్జించాలనే అంశాలపై దృష్టి సారించాలి. వివిధ పథకాల్లో కేంద్రం నుంచి ఎలా నిధులు ఉన్నాయో గుర్తించి ..ఆ మేరకు ప్రతి పైసాను రాష్ట్రానికి తెచ్చుకునేలా కార్యాచరణ అమలు చేయాలి. రాష్ట్ర సొంత ఆదాయాలు పెంచుకుంటూనే.. కేంద్ర నిధులపై దృష్టి పెడితే .. రాష్ట్ర ఖజనా కు నిధుల ఇన్ ఫ్లో పెరుగుతుంది. ఈ దిశగా అధికారులు నిరంతరం పని చేస్తూనే ఉండాలి." అని ముఖ్యమంత్రి సూచించారు.

**రూ.180 కోట్ల విలువైన ఉపాధి పనుల బిల్లులు వచ్చేలా చేశాం**

"2014-19 మధ్య కాలంలో చేపట్టిన రూ. 180 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులను గత ప్రభుత్వం నిలిపేసింది. దీని వల్ల ఆ డబ్బులు కేంద్రం నుంచి రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ఆగిపోయిన ఉపాధి హామీ పనులను తిరిగి రీ-ఓపెన్ చేయించాం. ఏడాది పాటు నిరంతరం ఫాలో అప్ చేయడం వల్ల 3.52 లక్షలకు పైగా పనులను మళ్లీ రీ-ఓపెన్ చేసేందుకు కేంద్రం అంగీకరించింది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు త్వరగా ప్రాసెస్ చేయాలి. ఓ నెల రోజుల్లోగా ఈ పనులకు సంబంధించిన రూ.180 కోట్లు వచ్చేలా చేయాలి. ఇక గత ఏడాది లానే ఈసారి కూడా గ్రామాల్లో నరేగా పనులను ప్రాధాన్యతల వారీగా గుర్తించి.. గ్రామ సభల్లో ఆమోదం తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్సైజ్, ఇసుక, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్ల లాంటి శాఖల్లో సంస్కరణలు తెచ్చాం. ఇవి సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఈ సంస్కరణలతో ప్రజలకు మేలు జరుగుతోంది. రాష్ట్రానికి కొంత మేర ఆదాయం పెరిగింది. ప్రజలతో నిత్యం సంబంధం కలిగి ఉండే ఆదాయార్జన శాఖల పనితీరు



మెరుగ్గా ఉండాలి. ఆయా శాఖల పనితీరు మీద ప్రజల్లో సంతృప్తి స్థాయి కూడా పెరగాలి. ప్రస్తుతం అన్న క్యాంటీన్లు, పెన్షన్ల పంపిణీ వంటి వాటిల్లో సంతృప్తి స్థాయి 90 శాతం దాటింది. స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పంచాయతీ రాజ్, ఎక్సైజ్, గనులు వంటి శాఖల్లో కూడా సంతృప్త స్థాయి కూడా 90 శాతం వచ్చేలా అధికారులు పని చేయాలి." అని చంద్రబాబు ఆదేశించారు.

**అధికారులు సమర్థ నాయకత్వం అందించాలి**

"ఆదాయార్జన శాఖలను లీడ్ చేస్తున్న అధికారులు వినూత్నంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ శాఖలకు చెందిన అధికారులు చక్కటి నాయకత్వం అందిస్తే.. ఆయా శాఖల పని తీరు మరింత మెరుగ్గా ఉంటుంది. ఆయా శాఖల్లో ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని అన్నారు. నాయకులుగా ఆలోచించి..పని చేస్తే..ఎలాంటి సమస్యకు అయినా పరిష్కారం లభిస్తుంది. రాష్ట్రానికి అభివృద్ధి ఎంత ముఖ్యమో.. సంక్షేమమూ అంతే ముఖ్యం. రెండు సమపాళ్లల్లో ఉండాల్సిందే. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని.. రాష్ట్రాన్ని మరింత ప్రగతి బాటన పయనించే విధంగా పని చేయాలి." అని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏపీ లిక్కర్ కేసు...

## నిందితుల ఆస్తులు జప్తుకు కోర్ట్ గ్రీన్ సిగ్నల్



అమరావతి : ఏపీ మద్యం కేసు లో నేడు కీలక పరిణామం చోటు చేసుకుంది. లిక్కర్ కేసులో నిందితుల ఆస్తులు జప్తు చేసేందుకు విజయవాడ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం రూ.32 కోట్ల విలువైన ఆస్తులు సీజ్ చేసేందుకు అధికారులకు కోర్ట్ అనుమతి తెలిపింది. ప్రతివాదులకు ఆగస్ట్ 1 లోపు నోటీసులు ఇవ్వాలని ఈ కేసు విచారణ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా ఈ కేసులో నిందితుల ఆస్తులు జప్తు చేయాలని గతంలోనే ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

# వైసీపీ లీడర్ దారుణ హత్య



ఎచ్చర్ల: శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం ఫరీదుపేటలో దారుణం చోటు చేసుకుంది. కొయిరాలమెట్ట దగ్గర వైసీపీ నేత సత్తారు గోపి దారుణ హత్యకు గురయ్యారు. దుండగులు కత్తులతో వేటాడి దారుణంగా చంపారు. గోపి హత్యతో ఫరీదుపేటలో హైటెన్షన్ నెలకొంది. దీంతో ముందు జాగ్రత్త చర్యగా భారీగా పోలీసులు మోహరించారు. పట్టపగలు నడి రోడ్డుపై హత్య జరగడంతో ప్రజలు భయ భ్రాంతులకు గురయ్యారు. టీడీపీ నేతలే ఈ హత్య చేశారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఘటనా స్థలాన్ని ఎస్పీ మహేశ్వరరెడ్డి సందర్శించారు. నిందితులను త్వరలోనే పట్టుకుని.. వారికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏపీ, తెలంగాణ జల వివాదానికి చంద్రబాబే కారణం

### సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ : బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ సీఎం చంద్రబాబుపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం హైదరాబాద్లోని సీపీఐ ఆఫీస్లో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ఓవర్ యాక్షన్ వల్లే బనకచర్ల వివాదాస్పదంగా మారిందని ఆరోపించారు. ప్రాజెక్టుకు రూ.80 వేల కోట్లు ఖర్చు పెట్టారని తెలిపారు. ఈ ప్రాజెక్టుపై సరైన క్లారిటీ ఇవ్వకుండా పోలవరం, బనకచర్లపై లింక్ పెట్టి మాట్లాడారని తెలిపారు. ఆయన మాట్లాడిన పద్ధతి చూస్తే.. సహజంగా తెలంగాణకు కోపం వస్తోందన్నారు. తర్వాత రేవంత్ రెడ్డి బనకచర్లపై ప్రశ్నిస్తే.. మూడో సారి చంద్రబాబు ప్రెస్ మీట్ పెట్టారని తెలిపారు. మొత్తం నీళ్లు సముద్రంలోకి పోతున్నాయని, సముద్రంలోకి పోయే నీటిని ఎవరైనా వాడుకోవచ్చు కాదా అని చంద్రబాబు మాట్లాడినట్లు వివరించారు.
అయితే సముద్రంలోకి పోయే నీటిని వాడుకోవచ్చని, కానీ దానికి ముందు తెలంగాణతో చర్చించి ఉంటే బాగుండేదన్నారు. ముందే తెలంగాణ ముఖ్యమంత్రితో మాట్లాడి.. నీటి వాటాలను పంచాల్సి ఉండేదన్నారు. కానీ అవేవి చెప్పకుండా ఓవరాక్షన్ చేయడంతో సహజంగానే తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించిందన్నారు. ఏపీలో కరువు ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయకుండా.. ఈ బనకచర్లకు ఖర్చు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ముందు ఏపీలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత తెలంగాణతో చర్చించాకే బనకచర్ల కట్టుకోవాలన్నారు.

# ఆర్టీసి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఇ.యు కృషి

● ఆర్టీసి ఉద్యోగుల సమస్యలు పరిష్కారికి ఎపిజేఏసి సహకారం ● ఉద్యోగుల భకాయిలుపై ప్రభుత్వం స్పందించాలి ● ఆర్టీసి ఇ.యు 74 వ ఆవిర్భావధినోత్సవ వేడుకల్లో ● బొప్పరాజు , పలిశెట్టి దామోదరరావు. వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, మేజర్ న్యూస్ : ఏపియస్ ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ ఈ 74 ఏళ్ల చరిత్రలో ఆర్టిసి కార్మికవర్గానికి ఎన్నోహక్కులను,సంక్షేమపథకాలను సాధించామని బొప్పరాజు, మలిశెట్టి దామోదర్ రావు శుక్రవారం . 1952 నుండి 2020 లో ఆర్టిసి ప్రభుత్వంలో విలీనం చేసేంత వరకు కూడా ఆర్టీసి ఉద్యోగుల హక్కులను సాధించామన్నారు ,విలీనం అనంతరం కూడా ప్రభుత్వపరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో ఆర్టీసిలో ఏపిపిటీడి ఎంప్లాయీస్ యూనియన్ కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో ముందుండే యూనియన్ ఎంప్లాయీస్ యూనియన్ అని ఏపిజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు.
ఆర్టిసి) ఎంప్లాయీస్ యూనియన్ 74 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గణంగా నిర్వహిస్తూ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బాణాసంచులు కాలుస్తూ ఘనంగా ప్రారంబించారు.శుక్రవారం విజయవాడలో పి.యన్.బి.యస్ బస్సుస్టాండువద్ద ఉన్న విజయవాడ డిపో వద్ద ఏపిపిటిడి (ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ 74 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అమరావతి ఏపిజెఏసి కేక్ కట్ చేసిన అనంతరం చైర్మన్ బొప్పరాజు మాట్లాడుతూ ఆర్టీసిని విలీనం చేయాలని ఎంప్లాయి యూనియన్ చేసిన డిమాండ్ మేరకే గత ప్రభుత్వం ఆర్టీసిని విలీనం చేసిందన్నారు..అయితే విలీనంతో ఆర్టిసి ఉద్యోగులకు ఉన్న కొన్ని రాయితీలు,ఇన్సెంటివ్ స్కీమ్ను ఓవర్ టైమ్ డ్యూటీ (ఓటి) నిలిచిపోవడం, కారుణ్యనియామాకాలు నిలుపును సాధించుకున్నామని చెప్పారు.
.వీటన్నింటినీ ఏపిజేఏసి అమరావతి,ఎంప్లాయీస్ యూనియన్ ఆద్వర్యంలో గత ప్రభుత్వం హయాంలోనే 92 రోజులు ఉద్యము చేసి సాధించుకున్నామన్నారు
. ఇప్పుడు కూడా ప్రభుత్వం పరిధిలో పరిష్కారం కావల్సిన ఉద్యోగుల సమస్యలు ఉన్నాయని వాటిన్నింటినీ గతనెలలోనే ఇ.యు రాష్ట్రనాయకత్వం ఏపిజేఏసి అమరావతి నాయకత్వంతో కలసి ముఖ్యమంత్రి కార్యదర్శి
.ముద్దాడరవిచంద్రగారికి లేఖ ఇచ్చామని చెప్పాను. .వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తామని అలాగే ఆర్టీసి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం ఏపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ ఎటువంటీ పోరాటాలు చేసినా సరే ఏపిజేఏసి అమరావతి రాష్ట్రకమిటి పూర్తీ మద్దతు ఇస్తుందిని బొప్పరాజు తెలిపారు. అలాగే ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులంతా ఈకూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామిలపై ఎన్నో ఆశలతో ఎదురూ చుస్తున్నారు.కాని అందుకు తగ్గట్టు గా ప్రభుత్వం ఉద్యోగులకు ఆర్దిక పరమైన విషయం లో ఇంతవరకు ఏవిషయంలో కూడా దృష్టి సారించక పోవడంతో ఆర్టిసి ఉద్యోగులతో పాటు అందరూ ఆవేదనలో ఉన్నారని,జీతాలు,పెన్షలు మాత్రం ఒకటో తేదిన ఇస్తూన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు . ఇప్పటికే ఉద్యోగులలో ఉన్న అసంతృప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తున్నామని అప్పటికీ ప్రభుత్వం స్పందించి బకాయిలు చెల్లింపులలోగాని,12 వ పిఆర్సీకమీషన్ వేయడంలోగాని,ఐఆర్ ప్రకటించడం విషయంలో ఇంకా జాప్యం చేస్తే ఉద్యోగులలో అసంతృప్తి పెరిగి, ఉద్యోగుల్లో ఆందోళన పెరిగే అవకాశం ఉందని బొప్పరాజు అన్నా రుఈకార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగులకు ఇంతవరకు వేతనాల సవరణ 14 సార్లు జరిగితే ఇందులో 9 సార్లు వేతనాలసవరణ ఇ.యు గుర్తింపు కాలంలో చేయడమే కాకుండా ప్రతిసారి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతబత్యాలు ఇప్పించిన ఘణత ఎంప్లాయీస్ యూనియన్ కే ఉంది. అలాగే 2013 వేతనాల సవరణ 2015 లో చేసినప్పుడు 43 శాతం పిట్ మెంటును,2017 వేతనాల సవరణ 2019 లో 25 శాతం పిట్ మెంటును ఆర్టీసి ఉద్యోగులకు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే ఇ.యు గుర్తింపు కాలంలో సమ్మెకు సిద్దపడి రెండు సార్లు కలిపి 68 శాతం పిట్ మెంటు ను ఆర్టీసి కార్మికవర్గానికి ఇప్పించిన గణత ఎంప్లాయీస్ యూనియన్ దేనని పలిశెట్టి దామోదరరావు తెలిపారు.అలాగే ఆర్టీసిలో ఆరేళ్లుగా వివిధ కారణాలతో పెండింగు పడి ఉన్న ఆర్టీసి ఉద్యోగులకు పదోన్నతలకు ముఖ్యమంత్రిగారు వెంటనే అనుమతులు ఇవ్వాలని,విధ్యుత్ బస్సులను ఆర్టీసి యాజమాన్యమే నిర్వహించేలా చూడాలి ప్రవేటు ఆపరేటర్సుకు అప్పజెప్పి ఆర్టీసిని ప్రవేటు పరం చేయవద్దని ఇప్పటికే 25 శాతం అద్దెబస్సులు ఉన్నాయని తెలిపారు.అలాగే ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు స్కీమ్ సక్సస్ కావాలంటే ఈలోగానే కనీసం 10 వేలమంది సిబ్బంది నియామాకాలకు అనుమతులు ఇవ్వాలి,3000 బస్సులు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేసారు. దీంతోపాట వైద్యసౌకర్యాలు పాతపద్దతుల్లో రిఫరల్ ఆసుపత్రుల ద్వారా అందించాలని,రిటైర్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాడ్యూటీ లీవ్ ఎన్ క్యాష్ షెటిల్ మెంట్లు ప్రభుత్వం చెల్లించాలని,ఆర్టీసిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగు ఉద్యోగులకు ఉద్యోగ భధ్రతకల్పించేలా చర్యలు తీసుకోవాలని దామోదరరావు కోరారు.ఈకార్యక్రమంలో ఏపిజెఏసి అమరావతి నాయకులు పోలీసు ఉద్యోగుల సంఘం రాష్ట్రఅధ్యక్షులు జనుకుల శ్రీనివాసరావు,మున్సిఫల్ ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్రఅధ్యక్షులు టి.నాగేశ్వరరావు,క్లాష్ ఫ్లోర్ ఎంప్లాయీస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లేశ్వరరావు,ఇంజనిరీంగు అసోషియేషన్ రాష్ట్రఅధ్యక్షులు సంగీతం శ్రీనివాసరావు,ప్రధానకార్యదర్శి శ్రీనివాసరావు,ఏపిజేఏసి అమరావతి స్టేట్ ఉమెన్ చైర్ పర్సన్ శ్రీమతి పారే లక్ష్మి,సెక్రటరీ జెనరల్ శ్రీమతి పొన్నూరు విజయలక్ష్మి,క్యాప్టల్ సిటీ చైర్మన్ రవిప్రసాథ్,ఆర్టీసి ఔట్ సోర్సింగు స్టేట్ వర్కింగు ప్రెసిడెంటు వి.బాజీ తధితర నాయకులు ఏపిజేఏసి అమరావతి నుండి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఇ.యు రాష్ట్ర నాయకులు యం.డి.ప్రసాధ్, యం.డి.ఏ.సిద్దిక్ ,టి.వి.భవాని,మందపాటి శంకరరావు,
చక్రవర్తి,యస్.కె.మోహిద్దిన్,యస్.యస్.నారాయ,జి.యస్.నారాయణ,జోనల్ కార్యదర్శి వై.శ్రీనివాసరావు,జిల్లాకార్యదర్శి యస్.కె.సాగర్ విజయవాడ డిపో అధ్యక్ష,కార్యదర్శులు బాబు,రాధాకృష్ణతో అధికసంఖ్యలో ఆర్టీసి ఇ.యు ఉద్యోగులు పాల్గొన్నారు.

# చట్టాల సరళీకరణకుడి రెగ్యులేషన్ మరియు కంప్లయెన్స్ రిడక్షన్పై సమావేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన చట్టాల సరళీకరణలో భాగంగా సులభతర వాణిజ్యం కింద డి రెగ్యులేషన్ మరియు కంప్లయెన్స్ రిడక్షన్ అంశాలపై కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి(కోఆర్డినేషన్)కేబినెట్ సెక్రటేరియట్ మరియు టాస్కుఫోర్సు కమిటీ సభ్యులు మనోజ్ గోవిల్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ల నేతృత్వంలో శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కేంద్ర కార్యదర్శి మనోజ్ గోవిల్ మాట్లాడుతూ దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డీ రెగ్యులేషన్ మరియు కంప్లయెన్స్ రిడక్షన్ కు అనుగుణంగా చట్టాల్లో మార్పులు చేయడం ముందుందని పేర్కొన్నారు.కాలానుగుణంగా వచ్చే మార్పులకు అనువుగా సులభతర వాణిజ్యంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ చట్టాలకు అనుగుణంగా పాత చట్టాల్లో మార్పులు చేర్పులు,సరళీకరణ చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన రీతిలో ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు.దానిలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం డీ రెగ్యులేషన్ మరియు కంప్లయెన్స్ రిడక్షన్ పై కేంద్ర కేబినెట్ సెక్రటేరియట్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక టాస్కుఫోర్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వివిధ చట్టాల అమలును మరింత సులభతరం చేయడం ద్వారా ప్రజలకు వాణిజ్య వేత్తలకు ఉపయోగపడే విధంగా కృషి చేయడం జరుగుతుందని కేంద్ర కార్యదర్శి మనోజ్ గోవిల్ పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం నేషనల్ బిల్డింగ్ కోడ్ ను అమలులోకి తెచ్చిందని దానిని రాష్ట్రాలు పూర్తి స్థాయిలో అనుసరించి వివిధ బహుళ అంతస్తుల భవనాల్లో అగ్నిప్రమాద సంబంధిత భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని మనోజ్ గోవిల్ సూచించారు.
ఈసమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ వివిధ చట్టాల డీ రెగ్యులేషన్ మరియు కంప్లేయెన్స్ రిడక్షన్ కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వ జన్ విశ్వాస్ చట్టానికి అనుగుణంగా రాష్ట్ర స్థాయి చట్టాల్లో మార్పులు చేర్పులు చేపట్టి ఆయా చట్టాల సరళీకరణకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.ఇందుకు సంబంధించి ఇప్పటికే 76 చట్టాల్లో మార్పులు చేర్పులు చేసి సరళీకరణకు ప్రతిపాదించడం జరిగిందని వాటిలో ఎక్సైజ్ శాఖలో 18,భూగర్భ గనులు 19,కార్మిక ఫ్యాక్టరీస్ అండ్ బాయిలర్స్ శాఖలో 21,సహకార శాఖలో 4,ఇంధన శాఖలో 3 చట్టాలను ప్రతిపాదించినట్టు సిఎస్ పేర్కొన్నారు.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు సాంకేతికతను మరింత చేరువ చేసి తద్వారా సకాలంలో మెరుగైన సేవలు అందించడంలో ముందుందని ముఖ్యంగా వాట్సప్ గవర్నెస్ ద్వారా ఇప్పటికే 520 సేవలను అందుబాటులోకి తేవడం జరిగిందని సిఎస్ విజయానంద్ తెలిపారు.ప్రతి ప్రభుత్వ శాఖలో డిజిటల్ సాంకేతికతను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేచ్చేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.ముఖ్యంగా స్పీడ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ కింద వివిధ పరిశ్రమలు,సంస్థల స్థాపనకు ముందుకు వచ్చే వ్యాపార వాణిజ్య వేత్తలు వివిధ అనుమతులకై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సకాలంలో అవసరమైన అన్ని అనుమతులు ఆన్లైన్ సింగిల్ విండో విధానం ద్వారా అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు.
సమావేశంలో మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి,పరిశ్రమలు,కార్మిక,అగ్నిమాపక తదితర శాఖలకు సంబంధించిన చట్టాల సరళీకరణకు చేపడుతున్న మార్పులు చేర్పులపై ఆయా శాఖల కార్యదర్శులు వివరించారు.
ఈసమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంత రాము,ముఖ్య కార్యదర్శులు కుమార్ విశ్వజిత్,ఎస్ సురేశ్ కుమార్,కార్యదర్శులు డా.ఎన్.యువరాజ్,ప్రతిభా దేవి,డైరెక్టర్ ఫైర్ సర్వీసెస్ మురళి, కార్మిక,మున్సిపల్ పరిపాలన శాఖ అధికారులు శేషగిరి బాబు, జి.సంపత్ కుమార్,కేంద్ర ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రోడ్డు మీదకొస్తే తలకాయలు.. మామిడికాయలు పగలాల్సిందే

### మంత్రి పయ్యావుల ఆగ్రహం



అనంతపురం : లిక్కర్ స్కామ్కు సంబంధించి సిట్ దర్యాప్తులో చాలా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఈరోజు (శుక్రవారం) జిల్లాలోని కనేకల్ మండల కేంద్రంలో నిర్వహించిన సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల మీడియాతో మాట్లాడుతూ.. లిక్కర్ స్కామ్కు ఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సులు డబ్బులు తరలించారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్లో వాస్తవాలు తెలిస్తే భారతదేశం నివ్వరు పోయే విధంగా ఉందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా మెయిల్స్ చేసిన ఉదయ భాస్కర్పై కేసులు పెట్టి తీరతామని స్పష్టం చేశారు. ఉదయ భాస్కర్ దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టారని మండిపడ్డారు.
బంగారుపాళ్యంలో ట్రాక్టర్ లాక్కొచ్చి మరీ వైసీపీ చేసిన ట్రిక్స్ అన్నీ డ్రోన్ కెమెరాల్లో బయటపడ్డాయన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెటకారం తగ్గించుకుంటే మంచిదని హితవుపలికారు. బుగ్గన నోటికి వచ్చినట్లు పార్టీలో అస్తిత్వం కోసం మాట్లాడుతున్నారని.. ఇప్పటికైనా బుర్రకథలు ఆపాలన్నారు. దోమల మీద యుద్ధం, గాల్లో యుద్ధం మీరు చేశారని... అందుకే ప్రజలు కాల్చివాత పెట్టారని ఎద్దేవా చేశారు. దొంగ ఈ-మెయిల్స్ పంపిన వారిపై కేసు పెడతామని స్పష్టం చేశారు. జగన్ రోడ్డు మీదకు వస్తే ఆయన కారు కింద తలకాయలు కానీ.. మామిడికాయలు కానీ పగలాల్సిందే అంటూ దుయ్యబట్టారు. చిత్తూరులో మామిడికాయలు కొనొద్దని ఫ్యాక్టరీలకు చెప్పారని.. ట్రాక్టర్ల నుంచి బలవంతంగా మామిడికాయలు కింద పారబోశారని... చివరికి డ్రోన్ కెమెరాలో దొరికి పోయారని విమర్శించారు. పెట్టుబడులు పెట్టవద్దని చెప్పారని మండిపడ్డారు. మెయిల్స్ పెట్టి రాష్ట్ర ప్రభుత్వం పరువు తీసే విధంగా చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.కాగా.. సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పయ్యావులతో పాటు రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గడిచిన సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు మంత్రి, ఎమ్మెల్యే తెలియజేశారు.

# ఆర్యవైశ్యుల చూపు జనసేన వైపు

● జన సైన్యంలోకి దేవకి, పెనుగొండ, బావనాసి ● స్వయంగా స్వాగతించిన డీసీఎం పవన్ ● ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని హామీ



సూర్య ప్రధాన ప్రతినిధి: సనాతన ధర్మం సిద్ధాంతాన్ని ఏ ముహూర్తంలో అయితే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తలకెత్తుకున్నారో.. ఏమో కానీ.. రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల చూపంతా ఇప్పుడు జనసేన వైపే ఉంది. తాము బలంగా విశ్వసించే హిందూ ధర్మాన్ని ఒక్క పవన్ కళ్యాణ్ మాత్రమే పరిరక్షించగలుగుతారన్న ప్రగాఢ నమ్మకం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యుల్లో ప్రస్ఫుటమౌతుంది. అఖిలభారత ఆర్యవైశ్య అన్న సత్ర సముదాయాల కమిటీ చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లుతో పాటు ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పెనుకొండ సుబ్బరాయుడు, కాశి అన్నదాన సత్రం కమిటీ చైర్మన్ బావనాసి శ్రీనివాసరావు సమిష్టిగా జనసేన తీర్థం పుచ్చుకోవడమే అందుకు తాజా నిదర్శనంగా చెప్పుకోవచ్చు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో స్వయంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అన్ని విధాలా అండదండలు అందిస్తానని పవన్ కళ్యాణ్ స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా దేవకి మాట్లాడుతూ, నేటి సమాజంలో ఆదర్శభావాలతో కులమతాలకు అతీతంగా హిందూ ధర్మాన్ని పాటిస్తూ సనాత ధర్మానికి కట్టుబడి అనేక సేవా కార్యక్రమాల్లో తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్ పట్ల ఆకర్షితులై జనసేన పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అంతేకాక అనేక సందర్భాల్లో ఆర్య వైశ్య సామాజిక వర్గం పట్ల ఆయన చూపించిన ఉదార స్వభావం అత్యంత ముదావహమని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో తానే కాక ఆర్యవైశ్యుల్లో అధిక సంఖ్యాకులు జనసేన వైపు ఆకర్షితులవుతున్నట్లు ఆయన చెప్పారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలు అన్ని వర్గాల ప్రజలందరికీ ఉపయుక్తంగా ఉంటున్నట్లు ఆయన





వెల్లడించారు. పవన్ పనితీరు ఎంతో మందిని ప్రభావితం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అందుకే ఇంకా ఆలశ్యం చేయడం పొరపాటు అవుతుందన్న సదుద్దేశంతో.. పవన్తో కలిసి ప్రజాసేవ చేయాలన్న తలంపుతో.. సనాతన ధర్మ పరిరక్షణలో తాను కూడా భాగస్వామ్యం కావాలన్న సంకల్పంతో.. అధినేత సమక్షంలో పార్టీలో చేరినట్లు ఆయన వివరించారు. త్వరలో పవన్ కళ్యాణ్ని గారితో కలిసి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని దేవకి వెంకటేశ్వర్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడు కాశి అన్నదాన సత్రం కమిటీ చైర్మన్ భావనాసి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమకు పవన్ కళ్యాణ్ నాయకత్వంపై సంపూర్ణ విశ్వాసం ఉన్నట్లు ప్రకటించారు.

## జగన్ మీడియాను బహిష్కరించాలి

### టీజీ భరత్



కర్నూలు : మహిళలపై వైసీపీ నాయకులు కించపరిచేలా మాట్లాడుతున్నా.. వారి మాటలను సమర్థించేలా జగన్ పత్రిక, టీవీ చానెల్లో కథనాలు రావడం బాధాకరమని, ఆ మీడియాను ప్రజలు బహిష్కరించాలని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. గురువారం కర్నూలు నగరంలోని 13 డివిజన్లో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిపై వైసీపీ నాయకుడు ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు వైసీపీ నీచ సంస్కృతికి అద్దం పడుతున్నాయన్నారు.

# 'ఓజీ' షూటింగ్ పూర్తి



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ శక్తివంతమైన పాత్ర గంభీరగా అలరించనున్న చిత్రం 'ఓజీ'. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల్లో ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ 'ఓజీ' చిత్రీకరణ పూ-ర్తయిందని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా నిర్మాతలు ఒక ప్రత్యేక పోస్టర్ ను విడుదల చేశారు. వర్షంలో తడుస్తూ కారు దిగి గన్ తో ఫైర్ చేస్తున్న పవన్ కళ్యాణ్ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.

సుజీత్ దర్శకత్వం వహిస్తున్న 'ఓజీ' ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. 2025 సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో థియేటర్లలో అడుగు పెట్టనుంది. ఈ చిత్రంలో ఇమ్రాన్ హాష్మీ, ప్రియాంక అరుల్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియ రెడ్డి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎస్ తమన్ సంగీతం సమకూరుస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న 'ఆర్ఆర్ఆర్'ను నిర్మించిన డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ లో ఈ చిత్రం రూపొందుతోంది. డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 2025లో అతిపెద్ద సినిమాటిక్ ఈవెంట్‌గా ఇప్పటికే 'ఓజీ' ప్రశంసించబడుతోంది. రవి కె చంద్రన్, మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఫ్రేమ్ ని అద్భుతంగా మలిచేలా సాంకేతిక బృందం కృషి చేస్తోంది.పవన్ కళ్యాణ్ సరైన యాక్షన్ సినిమా చేస్తే బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచలనాలు నమోదవుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అలాంటి సంచలన చిత్రంగా 'ఓజీ' రూపుదిద్దుకుంటోంది.

# హైదరాబాద్‌లో 'ఆంధ్రా కింగ్ తాలూకా'



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా, మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న 'ఆంధ్రా కింగ్ తాలూకా' సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. నెల రోజుల కొత్త షూటింగ్ షెడ్యూల్ హైదరాబాద్‌లో నిర్మించిన సెట్‌లో ప్రారంభమైంది. ప్రస్తుతం, రామ్, భాగ్యశ్రీ బోర్సే పై ప్రేమ సన్నివేశాలను నైట్ బ్యాక్ డ్రాప్ లో చిత్రీకరిస్తున్నారు. ఈ నైట్ షెడ్యూల్ 10 రోజుల పాటు కొనసాగుతుంది. ఆ తర్వాత క్లైమాక్స్, ఇతర కీలక సన్నివేశాలను చిత్రీకరించడానికి టీం20 రోజులు డే టైంకి షూటింగ్ షిఫ్ట్ అవుతుంది. ఈ చివరి షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పూర్తవుతుంది. ఈ సినిమాలో కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమాపై అంచనాలని పెంచింది. టాప్ టెక్నిషియన్స్ తో ఈ ప్రాజెక్ట్ అత్యున్నత స్థాయి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. సిద్ధార్థ నుని సినిమాటోగ్రాఫర్‌గా పని చ్దేస్తున్నారు. వివేక్-మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా.

# 'కేడీ ది డెవిల్' అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది

కన్నడ యాక్షన్ ప్రిన్స్ ధృవ సర్జా హీరోగా కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నిర్మాత వెంకట్ కె. నారాయణ అత్యంత భారీ ఎత్తున నిర్మించిన చిత్రం 'కేడీ ది డెవిల్'. ఈ సినిమాను ప్రేమ్ తెరకెక్కించారు. ఈ మాట్లాడుతూలి .. "'కేడీ' కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా కెమెరామెన్ విలియం, మా నిర్మాత వెంకట్, సుప్రిత్, మ్యూజిక్ డైరెక్టర్ అర్జున్ అందరికీ ధన్యవాదాలు. నాకు సంజయ్ దత్ గారు అంటే ఎంతో ఇష్టం.



మూవీలో ధృవ సర్జాకు జోడిగా రీష్మా నానయ్య నటించారు. ఇక ఈ ప్రాజెక్ట్‌లో సంజయ్ దత్, శిల్పా శెట్టి, నోరా ఫతేహి వంటి వారంతా ముఖ్య పాత్రల్ని పోషించారు. గురువారం నాడు ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో.. ధృవ సర్జా ఆయనతో పని చేయడం ఆనందంగా ఉంది. శిల్పా శెట్టి వంటి యాక్టర్లతో పని చేయడం ఎప్పుడూ సంతోషంగానే ఉంటుంది. సెట్స్ మీద ఆమె మా యాక్టింగ్‌ను కరెక్ట్ చేస్తుంటారు. రీష్మా మంచి నటి. మా మూవీ త్వరలోనే రాబోతోంది. అందరూ చూడండి. అందరికీ నచ్చుతుంది' అని అన్నారు.

# " K-ర్యాంప్" గ్లింప్స్



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా " 'K-ర్యాంప్" ". కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న 11వ చిత్రమిది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. " 'K-ర్యాంప్" ' సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఓ స్పెషల్ వీడియోతో "K-ర్యాంప్" సినిమా నుంచి 'రిచెస్ట్ చిల్లర్ గయ్' గ్లింప్స్ రిలీజ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ నెల 14న ఈ గ్లింప్స్ రిలీజ్ చేయబోతున్నారు. కొచ్చి పోర్ట్ లొకేషన్ లో కిరణ్ అబ్బవరం, దర్శకుడు జైన్స్ నాని మధ్య సరదా సంభాషణతో రూపొందిం చిన ఈ అనౌన్స్ మెంట్ వీడియో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకున్న ""K-ర్యాంప్" మూవీ దీపావళికి గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

## బెస్ట్ ఫిల్మ్ గా
# ఓ భామ అయ్యో రామ

ఆడియన్స్ మనసు గెలిచిన ఎమోషనల్ ఎంటర్‌టైనర్. "ఓ భామ అయ్యో రామ" చిత్రం థియేటర్లలో సందడి చేస్తోంది. దర్శకుడు అవుదామనుకున్న సుహాస్ పాత్ర ని భామ పాత్ర లొ నటించిన మాళవిక ఎలా తన ప్రయత్నానికి తొడ్పడింది, ఎలా సుహాస్ ని దర్శకుడిగా నిలబెట్టింది అనేది సినిమా లొ ముఖ్యాంశం.. ఈ సినిమా లొ మళయాల భామ మాళవిక అందానికి , నటనకి తెలుగు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు.. సుహాస్ ని దర్శకుడి గా చేసే ప్రోసస్ లొ మాళవిక, సుహాస్ ల మద్య వచ్చే సన్నివేశాలు థియోటర్స్ లొ విజిల్స్ పడేలా చేస్తున్నాయి.. మధ్యలొ వచ్చే కొన్ని ప్యారడి కథ లు కడుపుబ్బ నవ్విస్తున్నాయి.. మళయాలం లొ జో చిత్రం తొ యువత



హ్రుదయాల్లొ విపరీతమైన క్రేజ్ ని సంపాయించిన మాళవిక ఈ సారి తెలుగు చిత్రం ఒ భామ అయ్యో రామ తొ కుర్రకారు హర్టు లొ ప్లేస్ సొంతం చేసుకుంది. ఈ వీకెండ్ ఒక్కసారైనా మాళవిక కొసం దియెటర్స్ కి వెళ్ళాలని ఫిక్స్ అయ్యిపోయారు.. మెదటి సారి కమెడియన్ ఆలీ చాలా ఎమోషనల్ పాత్ర లొ కన్నీళ్ళు తెప్పించారు.. సినిమా నేపథ్యం లొ సాగే ఈ కథ లొ క్రేజి దర్శకులు మారుతి, హరీష్ శంకర్ లు చక్కటి మెసెజ్ ఇచ్చే పాత్రలొ కనిపించారు.. ఈ ప్రపంచం లొ నేనొక్కదాన్నే అందగత్తే ని అని హీరోయిన్ చెబుతుంటే కుర్రకారు మనసు పులకిరించిపోతుంది.. మాళవిక క్యూట్ నెస్ కి ఫిదా అయిపోయారు..

## ఆగస్ట్ 29న
# "మైనే ప్యార్ కియా"

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మలయాళ చిత్రం మైనే ప్యార్ కియా ఫస్ట్ లుక్‌ను చిత్ర యూనిట్ ఇటీవల అధికారికంగా ఆవిష్కరించింది, ఇది రొమాన్స్, కామెడీ మరియు సస్పెన్స్‌లతో కూడిన



థ్రిల్లర్, ఫన్నీ ఎలిమెంట్స్ తో కూడిన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు మరియు రచయిత ఫైజల్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని స్పైర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సంజు ఉన్నితన్ నిర్మించారు, ఈ చిత్రం ఇండస్ట్రీ హిట్ మందాకిని తర్వాత కంపెనీ యొక్క నాల్గవ ప్రధాన వెంచర్‌గా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. రిచ్ మేకింగ్ వాల్యూస్‌తో ఎంటర్టైనర్‌గా ఈ సినిమా రూపొందించ బడింది. ప్రేక్షకులకు ఎంగేజింగ్‌గా ఫీల్ అయ్యే అంశాలు ఈ సినిమాలో చాలా ఉండబోతున్నాయి. హీరో, హీరోయిన్ హృదు హరూన్ మరియు ప్రీతి ముకుందన్ రిలీజ్ పోస్టర్ లో డిఫరెంట్ లుక్ కనిపిస్తున్నారు. అలాగే వాళ్ళ ఫ్రెండ్స్ గ్యాంగ్ కూడా పోస్టర్ లో ఒక ప్రమాదంలో ఉన్నట్లు కనిపిస్తున్నారు. పోస్టర్ చూస్తుంటే సినిమాపై అంచనాలు పెంచే విధంగా ఉంది. ఒక లవ్ స్టోరీలో ఉండాల్సిన అన్ని అంశాలు ఈ సినిమాలో ఉండబోతున్నాయి. ఆగస్ట్ 29న థియేటర్లలో విడుదల కానున్న మైనే ప్యార్ కియా ఒక రొమాంటిక్ కామెడీ-థ్రిల్లర్‌గా నిలుస్తుంది, హృదయాన్ని హత్తుకొనే అంశాలతో పాటు, హాస్యం మరియు ఉత్కంఠభరితమైన అంశాలు ఈ సినిమాలో ఉ ండబోతున్నాయి.

# 'సార్ మేడమ్' టైటిల్ టీజర్



వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, వెరీ ట్యాలెంటెడ్ నిత్యా మేనన్ జంటగా నటిస్తున్న రోమ్ కామ్ ఫ్యామిలీ డ్రామా 'సార్ మేడమ్'. "%ూా =బస్త్రస్త్రవను ాశీజవ క్ాశీతీఎ%" అనేది ట్యాగ్ లైన్. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్ పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ 'సార్ మేడమ్' టైటిల్ విడుదల చేశారు. ఈ టీజర్ పెళ్లికి ముందు ఓ అమ్మాయికి మెట్టినింటి వాళ్లు చెప్పే మాటలతో మొదలై.. భార్యభర్తల మధ్య జరిగే ఫన్నీ గొడవతో ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ మధ్య సాగే సంభాషణలు ప్రేక్షకుల్ని అలరించాయి. టీజర్ ప్రారంభంలో వంట మాస్టర్‌లా కనిపించిన విజయ్ సేతుపతి చివర్లో గన్ పట్టుకొని మాస్ యాక్షన్ లుక్ కనిపించడం చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. టీజర్ విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ పెర్ఫార్మెన్స్ హైలెట్ గా నిలిచింది. డైరెక్టర్ పాండిరాజ్ ఫ్యామిలీ జానర్ లో ఒక యూనిక్ స్టోరీతో వస్తున్నారని టీజర్ చూస్తే అర్ధమౌతోంది. టైటిల్ టీజర్ కి సంతోష్ నారాయణన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రంలో యోగి బాబు, ఆర్.కె. సురేష్, చెంబన్ వినోద్ జోస్, శర్వణన్, దీప ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# 'సీతా పయనం' నుంచి ఏ ఊరికెళ్తావే పిల్లా సాంగ్

మల్టీ ట్యాలెంటెడ్ అర్జున్ సర్జా దర్శకత్వం వహిస్తున్న లేటెస్ట్ ప్రాజెక్ట్ 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఐశ్వర్య అర్జున్, నిరంజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. అర్జున్, ధ్రువ సర్జా పవర్ ఫుల్ పవర్ ఫుల్ పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. గద్దర్ భార్య విమలా గద్దర్ ఈ సినిమా నుంచి ఏ ఊరికెళ్తావే పిల్లా పాటను లాంచ్ చేసారు. కనకవ్వ, గంగవ్వ, జోగిని శ్యామల, బేబీ లాంటి జానపద కళాకారుల సమక్షంలో సీత పయనం టీం అందరిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో గద్దర్ కుమార్తె వెన్నల గద్దర్ కూడా పాల్గొన్నారు. అనూప్ రూబెన్స్ ఈ సాంగ్ ని ఎనర్జిటిక్ ఫోక్ నెంబర్ గా కంపోజ్ చేశారు. రాహుల్ సిప్లిగంజ్, మధు ప్రియ హై ఎనర్జీ వోకల్స్ కట్టిపడేశారు. చంద్రబోస్ సాహిత్యం అందరినీ ఆకట్టుకుంది. ఈ సాంగ్ లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్ గా వుంది. విజువల్స్ చాలా ప్లజెంట్ గా వున్నాయి. వినగానే కనెక్ట్ అయ్యే ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ అయ్యింది. ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



# 'VISA - వింటారా సరదాగా'

ఒక వైపు అగ్ర కథానాయకులతో భారీ చిత్రాలు చేస్తూనే, మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తోంది ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. సితార సంస్థ నుంచి వస్తున్న మరో విభిన్న చిత్రం '%ఎఖూా% - వింటారా సరదాగా'. '%ఎఖూా% - వింటారా సరదాగా' ఫస్ట్ లుక్ తాజాగా విడుదలైంది. వినోదం, ప్రేమ, భావోద్వేగాలతో నిండిన ఓ సరికొత్త యూత్‌ఫుల్ రైడ్‌ను వాగ్దానం చేస్తున్నట్టుగా ఈ ఫస్ట్ లుక్ ఉంది. అమెరికా నేపథ్యంలో సాగే ఈ చిత్రం.. విదేశాలలో చదువుతున్న భారతీయ విద్యార్థుల జీవితాలను, వారి కలలను, సందిగ్ధతలను, స్నేహాలను మరియు మధుర క్షణాలను ప్రేక్షకుల మనసుకి తాకేలా చూపించనుంది. యువత మెచ్చేలా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి నూతన దర్శకుడు ఉద్భవ్ దర్శకత్వం వహిస్తున్నారు. అశోక్ గల్లా, శ్రీ గౌరీ ప్రియ, రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం విదేశాల్లోని విద్యార్థి జీవితంలోని ఎత్తుపల్లాలను ప్రతిబింబిస్తుంది. చదువు, సాంస్కృతిక మార్పులు, ప్రేమ, భావోద్వేగం ఇలా ప్రతి అంశాన్ని స్పృజిస్తూ ఈ తరానికి నచ్చేలా పూర్తి వినోదాత్మకంగా ఉంటుంది. హృద్యమైన కథతో రూపొందుతోన్న ఈ యూత్‌ఫుల్ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.



# 'జూనియర్' హైలీ ఎంటర్‌టైనింగ్ ట్రైలర్



జూనియర్' సినిమాతో సిల్వర్ స్క్రీన్‌లోకి అరంగేట్రం చేస్తున్న కిరీటి రెడ్డి టీజర్‌లో తన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ తో స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేశాడు. ఈ యూత్ అండ్ హై-ఎనర్జీ ఎంటర్‌టైనర్ కు రాధా కృష్ణ దర్శకత్వం వహించారు. ప్రతిష్టాత్మక వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మించారు. జూలై 18న రిలీజ్ కానుండటంతో టీం ప్రమోషన్స్ దూకుడు పెంచింది. పాటలు కూడా చార్ట్‌బస్టర్‌లుగా మారాయి. ఈరోజు దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. అభిని తల్లిదండ్రులు చాలా గారాభంగా చూసుకుంటారు. తండ్రి అభిని ఎంతో ప్రేమతో చూస్తాడు. కాలేజ్‌కి వచ్చిన తర్వాత క్లాస్‌మేట్ స్ఫూర్తిని ప్రేమించేస్తాడు. అప్పటి వరకు అభి జీవితం హ్యాపీగా, ఎలాంటి బాధ్యతలూ లేకుండా సాగుతుంది. కానీ, తన తండ్రి ఊరిలో ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్న తర్వాత జీవితం పూర్తిగా మారుతుంది. దర్శకుడు రాధాకృష్ణ ఈ సినిమాలో యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్, రొమాన్స్, మంచి ఎమోషన్స్ అన్నీ అద్భుతంగా బ్లెండ్ చేశారు. ఫాదర్-సన్ ఎమోషనల్ ట్రాక్, జెనీలియా పాత్ర, ఊరి బ్యాక్‌డ్రాప్ ఇవన్నీ కలిపి ఈ సినిమాను ఒక మాస్ అండ్ క్లాస్ ఆడియన్స్‌కి నచ్చే కమర్షియల్ ఎంటర్‌టైనర్ గా నిలబెట్టాయి.

# పూజా హెగ్డే ది ఎక్స్‌ప్లోజివ్ స్పెషల్ నంబర్ మోనికా

సూపర్ స్టార్ రజనీకాంత్, లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్ లో ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన క్రేజీ పాన్ ఇండియా యాక్షన్ మూవీ 'కూలీ'. కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్, ఫస్ట్ సింగిల్‌తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ సెకండ్ సింగిల్‌ను విడుదల చేశారు. మోనికా అనే ఈ పాట ఎక్స్‌ప్లోజివ్ నెంబర్ గా అదరగొట్టింది. సముద్ర నేపథ్యంలో సెట్ చేయబడిన ఈ పాటలో పూజా హెగ్డే రెడ్ కలర్ డ్రెస్ లో, ప్రతి ఫ్రేమ్‌ను తన అద్భుతమైన మూవ్స్ తో కట్టిపడేసింది. ఆమెతో పాటు సౌబిన్ షాహిర్ కూడా కనిపించడం ట్రాక్‌కు ఫన్ ఎనర్జీ తీసుకువచ్చింది. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ మరో చార్ట్‌బస్టర్‌ను కంపోజ్ చేశారు. అనిరుధ్, శుభలక్ష్మి కలిసి హై ఎనర్జీతో పాడిన ఈ సాంగ్ లో అసల్ కోలార్ రాప్ ఫ్రెష్ నెస్ యాడ్ చేసింది. కూలీ మూవీలో అమీర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్ వంటి పవర్‌హౌస్ స్టార్స్ నటించారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.